పంచబాణ రసాయనం
ధాతుపుష్టిని వెంటనే కలిగించును.
20 రోజులకు 40 మాత్రలు రు.10/-మాత్రం.
ప్రస్తుతము వాడుకలోనున్న 300 విధములగు ఆయుర్వేద దోషధములు దొరకును.
క్యాటలాగు వుచితం.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు.
ప్రధాన చికిత్సకులు:
ఆయుర్వేదాచార్య శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి.

ఆంధ్రపత్రిక.

3163396

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 MONDAY 19th August 1946 No. 119 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

భారతలక్ష్మి బ్యాంకులి.
స్థాపితం: 1929.
ప్రధాన కార్యస్థానం: మచిలీపట్నం.
ప్రకటన
మా బెజవాడ బ్రాంచి యెండూరివారివీధి యందు ది 22-8-46 వ తేదీన తెరువబడును. అన్నివిధములైన డిపాజిట్లు అంగీకరించ బడును. వివరములు వ్రాసి కనుగొనవచ్చును.
భోగరాజు వేంకటరత్నం,
మేనేజింగు డైరక్టరు.

తాత్కాలిక ప్రభుత్వనిర్మాణంగురించి నెహ్రూ - వేవెల్ సంప్రతింపులు

కలకత్తా దౌర్జన్యాలు

ముస్లింలీగ్ సంబంధం లేదు

జిన్నా ప్రకటనము

బొంబాయి, ఆగస్టు 17: "దౌర్జన్యాలను నేను నిర్మొహమాటముగా నిరసిస్తూ ఉన్నాను. బాధితులను గురించి నేను తీవ్రముగా విచారపడుతున్నాను." అని జిన్నాగారు అన్నారు. "ఇప్పుడు పత్రికలలో వెలువడిన ధనప్రాణనష్టాలకు ఎవరు బాధ్యులో ఇప్పుడు నాకు తెలియడములేదు. ఎక్కడనుంచికూడా, రాష్ట్రీయ ముస్లిములీగు కార్యకర్తలవారినుంచి కానీ బెంగాలు ప్రభుత్వమువారి దగ్గరనుంచి కానీ అధికారవర్తమానాలు నాకు అందలేదు. సమర్థించడానికి వీలు కాని దురాగతాలకు పూనుకొన్న దోషులు ఎలాప్రకారము శిక్షించబడుదురో." ముస్లిములీగువారి సలహాలకు విరుద్ధముగా ఈ చర్యలు జరిగినవి. ముస్లింలీగు విరోధుల చేతులలో వాండ్లు కీలుబొమ్మలు అయినారు. ఇదంతా కలహప్రేరేపకులవల్ల జరిగిఉండవచ్చును. ఈ దౌర్జన్యానికి ముస్లిము వారు పూనుకొంటారు అంటేనే నమ్మశక్యంగా లేదు. అట్లాకాకుండా ముస్లిము లీగువారెవరయినా ఈ పనికి పూనుకొన్నట్లయితే రాష్ట్రీయ ముస్లిములీగువారు వెంటనే వారిమీద చర్యతీసుకొనవలెను. నేను ఏదిచెప్పడానికి అధికార వర్తమానాలు రావలెను.

ముస్లిము నాయకులను అరెస్టుచేయవలెను

బొంబాయి, ఆగస్టు 18: "ముస్లిములీగు వారి లక్ష్యము అయినటువంటి పాకిస్తాను స్థాపించడానికి ముస్లింలీగువారు పోరాటము సాగించి రక్తపాతము చేయవలెను." అని ప్రకటించినారు కనుక ముస్లిములీగును అక్రమసంఘముగా శాసించి ముస్లిము నాయకులను అందరినీ జిన్నాతోసహా అరెస్టు చేసి జయిలులో పెట్టవలసిందని ఆంటి పాకిస్తాన్ ఫ్రంటువారున్నూ గిర్గాంజిల్లా హిందూమహాసభవారున్నూ జాయంటుగా సభచేసి తీర్మానము చేసినారు.

బొంబాయి, ఆగస్టు 18: బెంగాలులో ముస్లిమ్లీగు ప్రభుత్వమువారు అసమర్థులయి శాంతి భద్రతలను నిలవపెట్టినందుకున్నూ బెంగాలులో హిందువుల ధనమాన ప్రాణాలు భయంకరావస్థలో ఉన్నందుకున్నూ లీగు ప్రభుత్వాన్ని బర్తరపు చేయించి రాష్ట్రీయ రాజ్యాంగ నిర్వహణను గవర్నరు అధీనముచేయవలసిందని రాజప్రతినిధికి ఆల్ ఇండియా ఆంటి పాకిస్తాన్ ఫ్రంటు సాధారణ కార్యదర్శి యల్. జి. తల్పే తంతియిచ్చినాడు.

లీగ్ కలసిరాకపోయినా వారాంతానికి కొత్త కార్యవర్గం ఏర్పడుతుంది

కలకత్తా సంఘటనల విషయమై వైస్రాయి ఆందోళన

ముస్లిం 'దురాక్రమణ' చర్యలను బ్రిటిష్ ప్రభుత్వం సహించదని

ఢిల్లీ అభిజ్ఞవర్గాల అభిప్రాయం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 17: తాత్కాలిక కేంద్ర ప్రభుత్వంలో పాల్గొనే సభ్యుల పేర్లను ఆదివారం ఉదయం (18-వ తేదీ) లోపుగా అందజేయవలసిందని వైస్రాయి లార్డ్ వేవెల్ రాష్ట్రపతి నెహ్రూను కోరినట్లు నమ్మకంగా తెలుస్తున్నది. ఆదివారం ఉదయమే 10-30 గంటలకురాష్ట్రపతి, రాజప్రతినిధి తిరిగి ఈ విషయమై సమావేశమవుతారని కూడా వినవస్తున్నది. 17-వ తేదీ అపరాహ్ణం వేవెల్-నెహ్రూల సమావేశం సంతృప్తికరంగా సాగినట్లు విజ్ఞులు తెలుపుతున్నారు. ముస్లింలీగు యెడల కాంగ్రెస్ కనబరచిన సమాధాన వైఖరి రాజప్రతినిధికి బాగా నచ్చినట్లు తెలుస్తున్నది. బొంబయిలో పండిట్ నెహ్రూ జిన్నాను కలుసుకోవడం, సమాధానవైఖరిలో సంభాషించడం వేవెల్‌కు ముఖ్యంగా నచ్చింది.

కలకత్తా విషాదసంఘటనలు వైస్రాయిని దిగ్భ్రమపరచినవనీ, అక్కడ భద్రత నెలకొల్పే విషయంలో లార్డ్ వేవెల్ స్థిర సంకల్పుడై వున్నాడనీ, ఈ దురంతాలకు కారణభూతులైన నేరస్థుల-ఎంత ఉన్నత స్థాయాకు సంబంధించినవారైనప్పటికీ చర్యలు తీసుకోవాలనే వైస్రాయి నిర్ణయించుకున్నాడనీ కూడా ఇదేవర్గాలవారంటున్నారు.

పారిస్ శాంతిసమావేశంలో బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు ఏ. వి. అలెగ్జాండర్ చెప్పినమాటలను కొందరు జ్ఞప్తికి తెస్తున్నారు. కలకత్తా దురంతాలను న్యూఢిల్లీ ప్రభుత్వం దురాక్రమణ చర్యగానే భావిస్తున్నది; బ్రిటిషు ప్రభుత్వంగాని, వైస్రాయి వేవెల్ గాని వీటిని సహించి ఊరుకోలేరట. బ్రిటిషు సామ్రాజ్య సింహం ఇంకా చావలేదనీ, హిట్లర్ జర్మనీని హతమార్చినట్టి ఈ సింహం, ఎంత కట్టుబాటుతో ముందుగా ఆలోచించి సాగించినప్పటికీ కలకత్తా దురంతాలను కూడా అణచివేయగలదనీ కూడా అలెగ్జాండర్ ఆసభలో అన్నాడు.

భారతదేశంలోనూ, బెంగాలురాష్ట్రంలోనూ సక్రమ పరిపాలన సాగేటట్లుచూడవలసిన బాధ్యత ఇంకా వైస్రాయి వేవెల్‌పైనా, గవర్నర్ బ్రబోర్న్‌పైనా లేకపోలేదు. ఈ విషయంలో వీరు బ్రిటిష్‌పార్లమెంటుపట్ల బాధ్యత కలిగి ప్రవర్తించవలసి వున్నది. కేంద్రంలో తాత్కాలిక కేంద్ర ప్రభుత్వం ఏర్పడినప్పటికీ అశాంతి తొలగకపోవచ్చు. దేశంలో శాంతి భద్రతలను కాపాడే విషయంలో తన సంపూర్ణ సహకారం లభ్యం కాగలదని వైస్రాయి మాట ఇచ్చాడు. వచ్చేవారం ఆఖరుకు నూతన కేంద్రప్రభుత్వం ఏర్పడుతుందని ఇక్కడ విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

అధికారప్రకటన

వైస్రాయిభవనంనుంచి ఈ క్రింది అధికారప్రకటన వెలువడింది:

"పండిట్ నెహ్రూ ఈ సాయంత్రం తాత్కాలిక కేంద్రప్రభుత్వ స్థాపనను గురించి సంభాషించాడు. త్వరలోనే వీరు ఉభయులూ తిరిగి సమావేశమవుతారు."

ఈ రోజు జరిగిన వేవెల్-నెహ్రూ సమావేశం ఫలితంగా తాత్కాలిక కేంద్ర ప్రభుత్వస్థాపన మరీ దగ్గరపడింది. ఈవారం ప్రారంభంలోనే ఇది ఏర్పాటు కావచ్చు. తాత్కాలిక ప్రభుత్వంలో పని చేయవలసిన సభ్యులపేర్ల జాబితానుతయారుచేయడమే ఇక తరువాయి. మంత్రిత్రయం జూన్ 16 వ తేదీన ప్రకటించిన పేర్ల జాబితానే ప్రాతిపదికగా పెట్టుకొని ఈ పేర్లను తయారుచేస్తారని తెలుస్తున్నది.

ముస్లింలీగు నిర్ణయం కారణంగా ఏర్పడిన కొత్తపరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులను పాతజాబితాలో చేస్తారు. తక్షణమే అధికార స్వీకారానికి వీలుగా 14 మంది సభ్యులను కొత్త ప్రభుత్వంలో చేరుస్తారు. ఐతే, ముస్లింలీగుతో సామరస్యం ఏర్పడినవాడు, ఈ 14 మంది సభ్యులు వైదొలగి, లీగుతో జరిగే సమరతుల ప్రకారం ఆ స్థానే మరొక ప్రభుత్వం ఏర్పడవలసి వుంటుంది.

కొత్తసభ్యులు వీరేనా?

ఇప్పటివరకు కనబడే సూచనలనుబట్టి ఈ కిందివారు కేంద్రప్రభుత్వంలో సభ్యులుగా వుంటారని తెలుస్తున్నది:

(1) నెహ్రూ (2) పటేల్ (3) రాజేంద్ర ప్రసాద్ (4) రాజగోపాలాచారి (5) శరత్‌చంద్రబోస్ (6) జగ్‌జీవన్ రామ్ (7) సర్దార్ బలదేవ్‌సింగ్ (8) డా॥ జకీర్ హుస్సేన్ (9) డా॥ జాన్ మత్తై; వీరుగాక నల్గురు లీగేతర ముస్లిములు ఒక పార్సీకూడా వుంటారు.

ఉపసంఘ చర్చ

కాంగ్రెస్ కార్యవర్గ పార్లమెంటరీ ఉపసంఘం 18 వ తేదీన సమావేశమవుతున్నది. కేంద్ర ప్రభుత్వంలో పాల్గొనే సభ్యులపేర్ల జాబితా 18 వ తేదీ నాటికి తయారవుతుందనే భావించడమవుతున్నది. పార్లమెంటరీ ఉపసంఘ సమావేశానంతరం పండిట్ నెహ్రూ వైస్రాయిని కలుసుకొని సమస్యను పరిష్కరిస్తాడు. వైస్రాయి నెహ్రూ సమావేశం 18వ తేదీ అపరాహ్ణంగాని 19-వ తేదీ సోమవారం ఉదయంగాని జరగవచ్చు.

కలకత్తా దురంతాలు

వైస్రాయి, నెహ్రూ ఇద్దరూ ఈ నాటి సమావేశంలో ఎక్కువసేపు కలకత్తా దురంతాలనుగురించి చర్చించినట్లు తెలుస్తున్నది. బొంబైలో జిన్నా-నెహ్రూల సంభాషణల వివరాలనుగురించి కూడా లార్డు వేవెల్ నెహ్రూద్వారా తెలుసుకున్నాడు. కలకత్తా సంఘటనల ఎడల కొత్త ప్రభుత్వం అనుసరించవలసిన విధానాన్ని గురించి కూడా ఆలోచించారు.

వైస్రాయి జిన్నాను కలుసుకుంటాడా?

తాత్కాలిక కేంద్రప్రభుత్వ స్థాపన ప్రయత్నాలు ఢిల్లీలో ప్రారంభమైనవని అమెరికన్ ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు. బొంబైనుంచి విమానంలో ఢిల్లీకివచ్చే రాగానే, పండిట్ నెహ్రూ వైస్రాయి వేవెల్‌తో సంభాషణలు ప్రారంభించాడు. ఇంకా ఏవిధమైన నిర్ణయాలూ జరగలేదు. ఉభయపక్షాలవారూ మూకీభావం చూపుతున్నారు.

వైస్రాయి కూడా, జిన్నాను కలుసుకోవైనా కలుసుకోవచ్చు; లేదా, వర్తమానమైనా పంపవచ్చు. లీగు చేరకపోయినప్పటికీ, కాంగ్రెసు ఏర్పాటుచేసే తాత్కాలిక ప్రభుత్వాన్ని వైస్రాయి కాదనడు.

దక్షిణ పరిషియాలో ప్రజాసంక్షోభం

బాగ్దాదు, ఆగస్టు 17: పరిషియా దక్షిణభాగములోని అరబిస్తాను అనే పరగణా యిదివర కొకప్పుడు ఇరాకులో చేరియుండెను. దీనికి ఇరక్కనే చేరువగా ఖుజిస్తాన్ పరగణా కలదు. ఇది ఇరాకుకు పర్షియాకు సరిహద్దులో నున్నది. ఈ పరగణాలోనే బ్రిటిషువారి ఆధీనంలో యిప్పుడున్న కిరసనాయిలు గనులు కలవు. ఈ బ్రిటిషు కిరసనాయిలు గనులనుసంరక్షించుకొను నిమిత్తమై ఇండియా నుంచి బాస్రాకు (ఇరాకుకు) భారతీయుపటాలములు ఈ నెలారంభంలో పంపబడెను.

అరబిస్తాను పరగణాలోని ప్రజలను ప్రస్తుత పరిషియాప్రభుత్వము దారుణంగా హింసించుచున్నదని ఆచటి అరబ్బీజాతులవారి నాయకుడైన షేకు అబ్దుల్లాగారు ఇరాకు ముఖ్యపట్టణమైన బాగ్దాదుకు విచ్చేసి ఇరాకుప్రభుత్వంతో మొరపెట్టుకున్నారు.

వీరు ఈక్షణము ముఖ్యనగరమైన కెయిరోకు వెళ్లి అచటి అరబ్బీరాజ్యాల సమితితోకూడా యీ విషయములను విన్నవించుటకై పోవుచున్నారు.

ఖుజిస్తానులోని అరబ్బుల కష్టనిష్ఠురములనుగూర్చి విచారణ చేయుటకై ఈ వారారంభములో పరిషియా ప్రభుత్వ ప్రతినిధులు కొందరు టెహరానునుండి ఖుజిస్తానుకు వెళ్లిరి.

న్యూఢిల్లీ

ఈ నగరమున రెండుదినాలు సమ్మె చేసిన పిదప పాకీవారు మరల పనులలో చేరుకున్నారు. (అ. ప్రె.)

కొచ్చిన్‌లో బాధ్యతాయుత ప్రభుత్వం

మహారాజా ప్రకటన

ఎర్నాకులము, ఆగస్టు 17: కొచ్చిన్ సంస్థానములో యింతవరకున్నూ దివాన్ అధికారములో ఉంటూ ఉన్న లాండ్ రెవెన్యూ, ఎక్సయిసు, పరిశ్రమలు, విద్య, పబ్లిక్‌వర్క్సు, ఫారెస్టు, అహారము, టెక్‌స్టయిల్స్, ఇన్‌కంటాక్సు మొదలైన అనేక శాఖలను మంత్రివర్గమువారి స్వాధీనము చేస్తున్నట్లుగా ఈరోజున నొచ్చిను మహారాజాగారు ప్రకటించినారు. ఈవిధముగా చేసినందువల్ల ఆయా శాఖలన్నీ ప్రజాప్రతినిధుల స్వాధీనములో ఉంటవి. శాంతి భద్రతలున్నూ ఖాజనాయున్నూ ఈ రెండూ దివాన్ అధికారములోనే ఉంటవి. ఈరెండు శాఖల జవాబుదారి దివానుది. ఈ నిర్ణయాన్ని మహారాజాగారు సందేశము మూలకముగా కొచ్చిన్ శాసనసభలో వెల్లడించినారు. ఈ సందేశము పూరిపాఠము. ఈనాటి తాత్కాలిక ప్రభుత్వమువారు కొత్త రాజ్యాంగ విధానము అమలులోకి వచ్చే పర్యంతమున్నూ సహకారము చేసేటట్లయితే యిప్పుడు అమలులో ఉన్న రాజ్యాంగవిధానములోనే బాధ్యతాయుత ప్రభుత్వాని వృద్ధిచేయవచ్చునని నా అభిప్రాయము. ఈ అభిప్రాయాన్ని యెప్పుడూ స్పష్టపరుస్తూనే ఉన్నాను. నాయకులు నాకు అందచేసిన మెమొరండమును నేను అత్యంత జాగ్రత్తతో ఆలోచించినాను. నాయకులు స్వయముగా చెప్పిన దంతా విన్నాను. అందరి గమ్యము అయిన దానిని సాధించడానికిన్నీ ఈ లోపల నాతో సహకారముచేస్తూ ప్రభుత్వము నడిపించడానికిన్నీ వారు శ్రద్ధాసక్తులతో ఉన్నారని నేను నమ్మినాను. ఈ నమ్మకము కలిగినందువల్లనూ నేను పరిపూర్ణముగా ఆలోచించినా దివాన్‌తో సంప్రదించి ఈ ప్రకటనము సంతోషముగా చేస్తున్నాను.

నా రాజ్యాభిషేకసమయములో నేను చేసిన ప్రకటనము ప్రకారము ఆయా విషయాలను మంత్రివర్గమువారు చర్చించి నిర్ణయించవలెనన్న ఆచారాన్ని వెంటనే ఆచరణలో పెడుతున్నాను. మంత్రులందరున్నూ దివాన్‌తో సామరస్యముతోనూ అన్యోన్యసహకారముతోనూ పనిచేస్తారనీ ఇక్కడ బాధ్యతాయుత ప్రభుత్వము సుసాధ్యమని మార్గదర్శకముగా చూపించగలరనీ ఆశపడుతున్నాను.

దక్షిణ ఆఫ్రికా భారతీయులు

గాంధిజీ సలహా

అహమ్మదాబాద్, ఆగస్టు 18: దక్షిణాఫ్రికా భారతీయుల పోరాటము గురించి గాంధిజీ ఈ వారం హరిజన పత్రికలో ఇలా వ్రాసినారు.

"దక్షిణాఫ్రికా భారతీయుల వీరోచిత పోరాటం సాగుతూ ఉంది. వారి ఉత్సాహం ఏమీ తగ్గలేదు. ఇలా సాగేటట్లే కన్పిస్తున్నది. పోరాటం సాగించుతూ ఉన్నవారు ఎంత ఎక్కువకాలం పోరాడితే వారి ప్రతిష్ఠ అంత ఎక్కువవుతుంది. దీర్ఘకాలం బాధపడడం అనే విషయం దేంట్లో అయినా అంతే కావాలని దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసింది అంత త్వరగా మారదు. పోరాటం సాగిస్తున్నవారిని నిరుత్సాహపరచడానికి నేనిలా చెప్పడంలేదు. ప్రతిఘటించేవారిం కాబలంగా ప్రతిఘటన సాగించేందుకు సన్నద్ధం కావడానికే నేనిలా చెప్తున్నాను. తొందర్లో తమ పోరాటం ముగిసిపోతుందని వారు భావించరాదు. కాలం ఎప్పుడూ బాధలు సహించేవారికి అనుకూలంగానే ఉంటుంది. నిరంకుశత్వం స్వరూపతత్వాలు కాలం గడచినకొద్దీ బాగా బయటపడిపోతవి.

పాకీవారి సమ్మె

అనకాపల్లి, ఆగస్టు 17: ఇక్కడ పాకీవారిసమ్మె బాగా సాగుతూనే వుందిగాని ప్రజలు ఉత్సాహకరంగా వీధులు ఊడలియిన మురికివున్న ప్రదేశాలను ఊడుస్తున్నారు. అది చూచి 30 మంది పాకీవారు పనులలోకి చేరారు.

తెనాలి

ఇక్కడ సమ్మెకలన ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక తాలూకా హైస్కూలు విద్యార్థులున్నూ ప్రజలున్నూ వీధుల నూడుస్తున్నారు.

పాలస్తీనా సమస్యా పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వ పథకం

వాషింగటన్, ఆగస్టు 17: పాలస్తీనాలో ఎటువంటి ప్రభుత్వపద్ధతిని అమలు పరచవలెనను విషయమై ఇంగ్లండు అమెరికాలు కలిసి ఒక పథకమును తయారు చేసెను. దాని నిప్పుడు వెల్లడింపకూడదని అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమాను గారు అన్నారు.

ఈ పథకమును అతి రహస్యంగా ఉంచవలెనని అమెరికా ప్రభుత్వాధికారులు నిర్ణయించారు. కాని బ్రూపియర్సుగారు యీ పథకములోని కొంతభాగమును ఏదో విధంగా సంగ్రహించి వెల్లడించారు. పియర్సుగారు వెల్లడిచేసిన సదరు పథక భాగము సరియైనదే యని అమెరికాలోని ప్రభుత్వాధికారులు అన్నారు. ఈ పథకమును నిర్వచిస్తూ వ్రాయబడిన కాగితమునకు నకళ్లు కావలసి దానికి ఫోటోలు ప్రభుత్వమువారిచే తీయబడెను.

పాలస్తీనా రాజ్యమును వేర్వేరురాష్ట్రములుగా విభజించవలెను. ఈ రాష్ట్రములన్నియు స్వతంత్రాధికారము కలవై యుండవలెను. కాని ఒక కేంద్ర ప్రభుత్వముయొక్క అంతరాష్ట్రగములుగా యీ రాష్ట్రములు వ్యవహరించవలెను. ఆ కేంద్ర ప్రభుత్వము యీ రాష్ట్ర ప్రభుత్వములు కలిసి ఒక సమాఖ్య ప్రభుత్వవిధానమునను సరించి యుండవలెను. ఫెడరేషనుగా ఏర్పడవలెను. కేంద్ర ఫెడరల ప్రభుత్వము బ్రిటిషు గవర్నమెంటు వారి చేతులలోనే యుండవలెను. కేంద్ర ఫెడరలు ప్రభుత్వము సైనిక శాఖ విదేశాంగవ్యవహారశాఖా రేవు సుంకములు దేశీయపరిశ్రమల సుంకములు వీటికి సంబంధించిన అధికారము కలదై యుండవలెను. ఇదిగాక ప్రారంభదశలో పోలీసుశాఖ, జియిల్లశాఖ, న్యాయవిచారణశాఖ, రైల్వేసౌకర్యములు, తంతితపాలాలు, విమాన రహదారీ, రేడియోప్రచారం, వీటికి సంబంధించిన అధికారములుకూడా ఫెడరలు ప్రభుత్వవశమందే యుండును. వీలైనంత త్వరలోనే యీ వ్యవహారశాఖలకు సంబంధించిన అధికారము అంతాగాని కొంతగాని రాష్ట్రీయ ప్రభుత్వములకు ట్రాన్సఫరు చేయవలెను.

కలకత్తాలో స్త్రీలు, పిల్లలపై దౌర్జన్యం

అల్లరులలో మరణించినవారు 600 మంది

పట్టణపరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉన్నది

లూటీల నివారించడానికి అనేకదఫాలు పోలీసుకాల్పులు

కలకత్తా, ఆగస్టు 17: కలకత్తాలో పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉన్నదని బెంగాలు ప్రభుత్వము గత రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటనచేసింది. ఈ రెండు రోజుల్నుంచీ జరుగుతున్న అల్లరులలో ఎంతమంది మరణించిందీ యెంతమందికి గాయాలైనదీ ఇంకా లెక్కలు తేలలేదనీ కాని మరణించినవారి సంఖ్య అత్యధికంగానే ఉంటుందనీ ఆ ప్రకటనలో ప్రచురించబడింది. కలకత్తా ఉత్తర భాగంలో అల్లరులు మరీ ఉగ్రతంగా జరుగుతున్నచోట్ల పెద్దపెద్ద మిలిటరీదళాలను కాపలాపెట్టడమైనదనీ, తక్షణమే పరిస్థితి కొంతవరకు బాగుపడ్డదనీ ప్రభుత్వమువారు ప్రకటించారు. ప్రస్తుతం పరిస్థితి పైకి ప్రశాంతంగానే కనిపిస్తున్నా, నగరమంతా నిర్వేదముతోనూ ఆవేశముతోనూ అట్టుడికి నట్లుడుకుతున్నది.

ఈ రెండు రోజుల అల్లరులలో దాదాపు 600 మంది మరణించారనీ, 2500 మంది గాయపడ్డారనీ అనధికారరీత్యా అంచనా వేయబడింది.

బెంగాలు గవర్నరు సర్ ఫ్రెడరిక్ బ్రబోర్న్ నేటిరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ, దౌర్జన్యమును అరికట్టి ప్రస్తుత దారుణ పరిస్థితిని తుదముట్టించుటకు తాను కృతనిశ్చయుడై ఉన్నాడని నొక్కి చెప్పాడు. మంత్రివర్గముయొక్క సంపూర్ణాభిప్రాయంతో పోలీసులకు సహాయంగా మిలిటరీ వారిని పిలిపించడమైనదని అన్నాడు. స్వయం పరిపాలనోదయ సమయాన భారతదేశ మండలి ఈ మహానగరము జన సమూహముల హింసాదౌర్జన్యములకు బలికావడము అవమానకరమన్నారు.

జనసమూహాలను చెదరగొట్టడానికీ, లూటీలు జరగకుండా నివారించడానికి పోలీసులు నేడు అనేక పర్యాయములు తుపాకులు పేల్చారు. మిలిటరీవారుకూడా కాల్పులు జరిపారని వార్త వచ్చింది కాని ఈ వార్త ఇంకా నిర్ధారణకాలేదు.

ఇవాళ మధ్యాహ్నం పార్కుసర్కస్ ప్రాంతంలో పరిస్థితి ప్రశాంతించినట్లే వార్త వచ్చింది; కాని కార్పొరేషన్ స్ట్రీట్ నెల్లీస్ట్రీట్ల జంక్షనువద్ద ఇటుకలు రాళ్లు ఇంకా రువ్వుతూనే ఉన్నారు. వెల్లెస్లీస్ట్రీటులో ఉన్న ఫర్నిచరు దుకాణాల వరస ఒకటి ఆ చివరినుంచి ఈ చివరి వరకు దగ్ధంచేసి నేలమట్టం చేశారు. చేతికి చిక్కినంతవరకు సామగ్రిని అపహరించుకొని పోయినారు.

బెంటింక్ వీధిలో ఇళ్లమీదికి రాళ్లు ఇటికలు కుంభవృష్టిగా కురిపించారు. మళ్లీ ఇవాళరాత్రి తొమ్మిది గంటలనుంచి రేపు ప్రొద్దున నాలుగు గంటలవరకు కర్ఫ్యూ అమలు జరుపబడవలెనని పోలీసు కమీషనరు ఉత్తరువు జారీచేశాడు. శాంతి భద్రతల రక్షణలో పోలీసువారికి తోడ్పడగలందులకై మిలిటరీవారిని నగరవీధులలోకి పిలిపించడమైనదని బెంగాలు ప్రభుత్వము ప్రకటన చేసింది.

బ్రిటిష్ సైనికులు, భారతీయ సైనికులు ఇవాళ అపరాహ్ణం నగరంలో గస్తీ తిరుగుతున్నారు; ఇప్పటి అల్లరులలో సైనికులు గస్తీ తిరగడం ఇదే మొదటి పర్యాయం. కాలేజిస్క్వేరు, కార్న్‌వాలిస్ స్ట్రీటు, అప్పర్ సర్క్యులర్ రోడ్డు, మొదలైన ఉత్తర ప్రాంతాలలో సాయుధ శకటాల మీద సైనికులు గస్తీ తిరుగుతున్నారు. అల్లరులు ఘోరంగా జరిగింది. ఈ ప్రాంతాలలోనే. ఇవాళ, సాయంత్రం అయిదు గంటలలోగా ఫైర్ బ్రిగేడువారు మంటలు చల్లార్చడానికి మొత్తంమీద 230 చోట్లకు వెళ్లారు.

ఇవాళమధ్యాహ్నం మనిస్‌తోలా శ్యాంబజార్లమధ్య వీధికి ముప్పై, నలభైవాకాశవాలు కనిపించినవి. లోవర్ సర్క్యులర్ రోడ్డువద్దకూడా అనేకశవాలు పడి ఉన్నవి. ఇవాళ దొమ్మీలు తీవ్రంగానే జరిగినై. పోలీసులు అనేక పర్యాయములు తుపాకులుకూడా పేల్చవలసివచ్చింది. మిలిటరీవారుకూడా తుపాకులు పేల్చారని వచ్చినవార్త ఇంకా గ్రువపడలేదు.

కలకత్తాలో రెండుపెద్ద ఆసుపత్రులుతుత్తగాత్రులతో నిండిపోయినై. ఎక్కడాఒక అంకుశంమేదైనా లేకపోవడంవల్ల, కొత్తవారికి ప్రవేశనివ్వడానికి వీల్లేకపోతుందనీ, కొత్తగా తీసుకొనిరాబడుతున్నవారిని మిలిటరీ హాస్పిటల్‌కు మళ్లిస్తున్నారనీ, ఆంబులెన్సుదళంవారు చెబుతున్నారు.

కలకత్తా ఫైర్ బ్రిగేడువారు ఇవాళ మంటలు చల్లార్చడానికి మొత్తంమీద దాదాపు 500 చోట్లకు పరిగెత్తారు. నిన్న 400 చోట్లకు వెళ్లారు.

నిన్న 16 రాత్రి పోలీసులకు తోడుగా పంపబడిన బ్రిటిష్ సైనికులను కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఉపయోగిస్తున్నారు. ఇప్పటికీ శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రధానంగా పోలీసుల మీదనే ఉన్నది.

దొమ్మీలు అవిరామంగా జరుగుతున్నందువల్ల, పోలీసులు ఉన్నచోట ఉత్తరక్షణం ఉండకుండా ఒక చోటి నుంచి ఇంకోచోటికి పరిగెత్తవలసి వస్తోంది. 30 గంటలుగా ఒక్కక్షణమైనా విశ్రాంతి లేకుండా పనిచేస్తున్న ఒక ఆఫీసరు ఇలా అన్నాడు:—"వీధులల్లో నిరుమనిషిపాని శవాలనుట్టలు పెరిగిపోతున్నవి. వీటిని వీధులల్లోంచి మోసుకుపోవడం మా శక్తికి మించిన పని దోవలో కాళ్ళకు అడ్డం తగులకుండా, శవాలన్నిటినీ రోడ్డుప్రక్కకు చేర్చ గలిగినా ధన్యులమే."

స్త్రీలయు పురుషులయు శిశువులయు జాతర జరుగుతున్నది; నగరమంతటా దుకాణాలూ కొట్లూ లూటీ అవుతున్నవి. పౌరుల ఇళ్లనుకూడా నిప్పుపెడుతున్నారు. చనిపోయినవారియు, గాయపడ్డవారియు సంఖ్యను ఖచ్చితంగా చెప్పగలిగినవారు ఎవ్వరూ లేరు. ఈ మారణహోము ముగిసేటప్పటికి, వృక్షసంఖ్యను శతమానంలోనూ తక్షణగ్రక్షలసంఖ్యనుసహస్రమానంలోనూ లెక్క చెప్పవలసి వస్తుంది. అని మాత్రం ఒక పోలీసు అధికారి అన్నాడు.

శుక్రవారం దొమ్మీలో మరణించి పడి ఉన్నవారిని ఇంకా వీధులల్లోంచి తొలగించలేదు.

రుండగేంద్రు స్త్రీలపైనా, పసిపాపల మీదా విచక్షణలేక దౌర్జన్యంచేస్తున్నారు.

అమ్మకము

మెట్లర్లు, ఆముదరాట్నములు, పప్పురాట్నములు ఫిల్టరు ప్రెస్సులు, ఫిల్టరు ప్లేట్లు, కొటానుళ్లు, అమందస్తాలు మా వర్కుషాపులో అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. చక్కనిపోత. మంచి పనితనము.
ది నేషనల్ యింజనీరింగ్ వర్క్సు,
నోడే అప్పారావు, కాకినాడ.

టెండరు నోటీసు

విశాఖపట్నంజిల్లాబోర్డు సెంట్రలు ఆయుర్వేదిక్ ఫార్మసీకొరకు ముడిపదార్థములు మొదలగునవి 46-47 వ సంవత్సరమునకు సప్లయిచేయుటకు తే 30-8-46 ది పగలు 3 గంటలవరకూ సీల్డుటెండరులు తీసికొందురు. టెండరులకు కావలసిన మరఫు లన్నియు విశాఖపట్నం జిల్లాబోర్డు ప్రెసిడెంటువారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
ప్రెసిడెంటు, డిస్ట్రిక్టుబోర్డు.

మద్రాసు - ఢిల్లీ
విమాన సర్వీసు

సోమ, బుధ, శుక్రవారాలు	ఇ.సాం.వె.	మంగళ, గురు, శనివారాలు	ఇ.సాం.వె.
మదరాసు పోక	07-30	ఢిల్లీ పోక	07-30
హైద్రాబాద్ రాక	09-50	గ్వాలియర్ రాక	08-40
పోక	10-20	పోక	09-10
నాగపూర్ రాక	12-00	భోపాల్ రాక	10-35
పోక	12-20	పోక	11-05
భోపాల్ రాక	13-35	నాగపూర్ రాక	12-20
పోక	14-10	పోక	12-50
గ్వాలియర్ రాక	15-35	హైద్రాబాద్ రాక	14-30
పోక	16-00	పోక	15-00
ఢిల్లీ రాక	17-10	మదరాసు రాక	17-10

మద్రాసునుండి చార్జీలు

హైద్రాబాదు	రూ 65/-	భోపాలు	రూ 160/-
నాగపూరు	రూ 130/-	గ్వాలియర్	రూ 190/-
ఢిల్లీ			రూ 230/-

హైద్రాబాద్ - బెంగుళూరు
ఆది, గురువారములు

బెంగుళూరు పోక 15-00	హైద్రాబాదు పోక 09-00
హైద్రాబాదు రాక 17-30	బెంగుళూరు రాక 11-30

హైద్రాబాదునుండి బెంగుళూరు చార్జీ రూ 70/-

బుక్కింగు, ఇతర వివరములకు యీక్రిందివారికి వ్రాయుడు:
డక్కన్ ఎయిర్‌వేస్
సెంట్ థామస్ మౌంట్ ఏరోడ్రోమ్,
ఫోన్: 88955.

ట్రావెల్సు లిమిటెడ్,
9, మౌంటు రోడు, మదరాసు.
ఫోన్: 8575.

SABA & CO., DA 23-

శ్రేష్ఠమైన కాఫీ
ముడిగింజలు, వేయించినవి, పొడిచేసినవి
టోకుగాను, చిల్లరగాను
దొరకును.
మీ ఆర్డర్లను పంపుడు.
పాంటర్సుకాఫీ ప్రొపగాండ
గుంటూరు.

జోయ్‌కో వారి
డి. డి. టి.
(డిక్లోరో - డిఫెనైల్ - ట్రిక్లోరియోఈథేన్)
పొడరుగాను ద్రావకంగాను
యిప్పుడు లభించును.
దోమలు, నల్లులు, ఈగలు, చీమలు, చిమ్మటలు, కుమ్మరిపురుగులు, మొదలైన వాటిని నాశనం చేస్తుంది. ధాన్యాదులకు, కొయ్యకు, మొక్కలకు సంరక్షణగా నుపయోగింపవచ్చును.
వివరములకు:
జోషి పండిట్ అండ్ కో., లిమి
పోస్టు బాక్సు నెం. 68, బరోడా.
ఏజంట్లు:
పి. కె. జాషి అండ్ కో.,
పి. టి. మదరాసు.



గ్రామానికొక రేడియో: ప్రభుత్వంవారిఆలోచన

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి ప్రసంగం

చెన్నపురి, ఆగస్టు 17: "యుద్ధం వచ్చాక, యుద్ధఫలితంగానూ విజ్ఞానాభివృద్ధి వైర్లెస్ వ్యాప్తి హెచ్చయింది. ఇక ఈ పృథ్వీలో ఆటమిక్ శక్తి, వైర్లెసే మిగిలేట్లు ఉన్నయ్. ఇంగ్లండులో ఎవర్నో మనం చూడాలన్నా మాట్లాడాలన్నా, దివ్యదృష్టి, దూరదృష్టిగూడా రేడియో ద్వారానే జరగవచ్చు. ప్రపంచ వ్యవహారాలన్నీ వైర్లెస్ ద్వారానే జరుపుకోవచ్చు. మీరు మీ పరిశోధనాశక్తిని వినియోగించి, భూమండలంలోనే గాక, పైమండలాలు, గ్రహాలఉనికి, సంచారం, ప్రయోజనాలనుగూడా కనుక్కోవాలని చెబుతున్నాను" అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నిన్న సాయంత్రం వి. ఎస్. ఆర్. రేడియో ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి సంఘ ప్రారంభోత్సవాన్ని చేస్తూ చెప్పారు. ప్రిన్సిపాల్ ఎం. వి. శాస్త్రిగారు స్వాగతంఇస్తూ ఇక్కడి ప్రభుత్వంవారు సెంట్రల్‌పాలీటెక్నిక్ పెడుతున్నారనీ, ఒకే శాఖకు చెందినవి రెండు సంస్థలు ఒకచోట ఉండటం మేలుకాదనీ, ఈ సంస్థను కూడా అందులో చేర్చుకోవాలని చెప్పారు.

శ్రీ విశ్వనాథంగారు ఇల్లా చెప్పారు:- దేశంలో ఇల్లాంటి సంస్థలు ఏపీ లేనప్పుడు ఇటువంటి సంస్థను ఊహించి, స్థాపించిన సంస్థాపకులు ప్రశంసనీయులు. ఈ విద్యవల్ల ఇక్కడ శిక్షణ పొందినవారు తమ జీవికను తృప్తికరంగా నడుపుకోవడానికి సంపాదనను గడించుకోగల్గుతున్నారని వినటంమూలాన సంతోషంగా ఉంది. ఈ సంస్థను ప్రభుత్వంవారు తీసుకొనే విషయం ఆలోచిస్తారు. కాని ఈ బిడ్డను కని, పెంచి, అది పారాడుతున్నపుడు, మానవ అనురాగమూ ఆదరమూలేని, బంగాళాఖాతంలాంటి ప్రభుత్వానికి అప్పజెప్పతామని దీని జనకులు ఎందుకు అంటున్నారో అర్థంకాదు. (నవ్వు) ప్రభుత్వంవారు దీన్ని తీసుకున్నా తీసుకోకపోయినా, సంస్థాపకులు దీనిపై తమకుండే అభిమానంతో దీన్ని పైకితీసుకురావడానికి యత్నించడం మంచిదని నా అభిప్రాయం."

గ్రామానికొక రేడియో

రాష్ట్రంలో రేడియో వ్యాప్తిని చవుక రేడియోల ఉత్పత్తికిన్ని ప్రతిగ్రామానికి ఒకరేడియో పెట్టడానికి ప్రభుత్వంవారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వంవారికి ఈ సంస్థవారు తోడ్పడవచ్చు విజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతోంది. వైర్లెసుద్వారా మాట్లాడ్డం, వైర్లెస్‌ద్వారా వార్తలు పంపడం, వైర్లెస్‌ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు నడపడం, చివరకు వైర్లెస్‌ద్వారా సేతినడం, నిద్రపోవటంగూడా జరిగేట్లుంది (నవ్వు) మీరంతా మీ విజ్ఞానాభివృద్ధికి, దేశాభ్యుదయానికి, పాటుపడి మీ సంస్థకు, మీఫు పేరు ప్రతిష్ఠల తెస్తారని ఆశిస్తున్నాను."

శ్రీ వి. ఎస్. ఆర్. రాజగోపాలన్‌గారు ఈ సంస్థను తామే ఉంచుకుంటామనీ, ఈ రాష్ట్రంలో రేడియో ఫ్యాక్టరీని పెట్టించాలనీ కోరారు కార్యదర్శి అభివందనాలతో సభ ముగిసింది.

రాష్ట్రంలో హిందూస్తానీ వ్యాప్తి

200 హైస్కూళ్లు 300 మిడిల్ స్కూళ్లల్లో ఈ సాలున ఆరంభం

చెన్నరాష్ట్రంలో ఈ సంవత్సరం 200 హైస్కూళ్లల్లోనూ 300 మిడిల్ స్కూళ్లల్లోనూ హిందూస్తానీ ప్రవేశపెట్టడానికి ప్రభుత్వంవారు ఉత్తర్వులు జారీచేస్తున్నారని తెలుస్తోంది. ఈప్రకారం అయితే రాష్ట్రంలో సగం స్కూళ్లలో వస్తుందన్నమాట. పైగా హిందీ ఉపాధ్యాయుడుగా ఉండేవాడు స్కూలుఫైనల్ ప్యాసయి ఉండాలనే నిబంధనలేదు. ఉపాధ్యాయుల జీతాలు గూడా 50-/2/-75 వరకు ఉంటాయి.

హిందీ ఉపాధ్యాయులు

హిందీ ఉపాధ్యాయులు స్కూలు ఫైనలు పాసవాలని 1938 లో చేయబడిన ఉత్తరువు రద్దు చేయబడింది.

గ్రామసంఘాల పని

గ్రామసంఘాల నిర్మాణంలో ఆసక్తి గల తెలుపుకొనేవారు ఈ నెల 28-లోపున తెలుపుకోవాలనీ, ఆతర్వాత పార్లమెంటరీ కార్యదర్శులు జిల్లాలలో సంచారంచేసే, కమిటీలలో వివిధవర్గాల ప్రాతినిధ్యం విషయమై పరిశీలించి, సెప్టెంబర్ 10-లోగా తమ నివేదికలు అందచేస్తారనీ, సెప్టెంబర్ ఆఖరులోగా సంఘాల ఏర్పాటు పూర్తిఅవుతుందనీ ప్రభుత్వం ప్రకటించింది.

ఆంధ్ర రాష్ట్రం

పరిషత్తు సభ్యుల బాధ్యత

కళావేంకటరావుగారి ప్రకటన

రాజ్యాంగ పరిషత్తుసభ్యులు శ్రీ కళావేంకట్రావుగారిలా వ్రాస్తున్నారు.

అఖిలభారత రాజ్యాంగ పరిషత్సమావేశము సుమారు 1 నెలరోజులలో జరిగే సూచనలు గాఢముసుచున్నవి. పరిషత్సమావేశమునాటికే ఆంధ్రరాష్ట్ర సంపాదనా యత్నములనన్నింటిని సంపుటీకరించుకొని సిద్ధముగా నుండుట అత్యంతావశ్యకమని వేరుగా వ్రాయనక్కరలేదు. 25 సంవత్సరములనుండి ఆంధ్రమహాజనులు చేయుచు వచ్చిన యఖండకృషి ఫలోన్ముఖకాలమునకు వచ్చినది: ఈ సందర్భములో నాకు తోచిన సలహాలను క్లుప్తముగా వ్రాయుచున్నాను.

1. సమగ్రమయిన ఆంధ్రుల చరిత్ర ఇంగ్లీషులోలేదు. తక్షణము 100 పేజీలలో చరిత్రను క్లుప్తముగ వ్రాయించి, ఆంగ్లమున అచ్చువేయించి, ప్రతులను అందరు పరిషత్సభ్యులకు అందజేయవలెను.

2. ఢిల్లీలో పరిషత్సభలు, ఉపసంఘములు సమావేశమగు కాలములో ఒక కార్యాలయమును నెలకొల్పి, సభ్యులకు తగు సహాయము చేయవలెను: ఆ కార్యాలయము, ప్రచురణలవలన, పత్రికలతో వ్యాసములు ప్రకటించుటవలన రాష్ట్రము విషయమై ప్రబోధము చేయవలసి యుండును.

3. మదరాసు ప్రభుత్వమువారు, రాష్ట్ర నిర్మాణ విషయకమైన సమగ్రమును, అధికారయుతమునసంజాయిషీసేకరించుటకు ఒక కమిటీని (Fact finding Committee) నియమించవలసి యుండును: ఇందు విషయమై బడ్జెటు చర్చా సమయమున నా యుపన్యాసములో సూచించితిని: మరియు ఇట్టి కమిటీని నిర్ణయించవలెనని ప్రభుత్వమునకోరు నొక తీర్మానమును మదరాసు అసెంబ్లీలో యీ ప్రస్తుత సమావేశములోనే ప్రవేశపెట్టుటకు అనుమతింపవలెనని శ్రీ పార్టీ నాయకులకు వ్రాసితిని.

4. పరిషత్సమావేశకాలమున, ఆంధ్రరాష్ట్రమంతటను ప్రత్యేక సమావేశముల జరిపి, రాష్ట్రమును తక్షణము కోరుచు తీర్మానింపవలెను.

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు అధ్యక్షులు గొట్రెపాటి వెంకటసుబ్బయ్యగారిలా వ్రాస్తున్నారు:—

జమీందారీ సమస్య, నీటివసతుల లోటు, అటవీ యిబ్బందులు, ల్యాండు రివిన్యూ, గ్రామఆరోగ్యం, వ్యవసాయ సౌకర్యములు మొదలగు విషయాలన్నిటిలో రైతాంగం ప్రజలు మితిమీరిన యిబ్బందులు పడుతూ దారితెన్నులు లేక బాధపడుతూ వున్న సమయములో రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడి ప్రజానీకానికి సహాయపడుటకు పూనుకొన్నది. యిదే అదను గైకొని ప్రజలు, ప్రజాసేవకులు ముందుకువచ్చి ఆయా జిల్లాలలోని పరిస్థితులను మంత్రివర్గం దృష్టికి తేవాలి. రాష్ట్రమంతటి సమగ్రరిపోర్టు ఆయా విషయాలకు సంబంధించింది చర్చించి, మంత్రివర్గంకు సమర్పించుటకు యీడిసువ సభ్యులతోకూడిన సబ్ కమిటీలు యేర్పరచబడినవి. యీకమిటీల సమావేశమును యీ నెల 22 23 వ తేదీలలో బెజవాడలో, ఆంధ్రరత్నభవనములో జరుగును. దయచేసి సభ్యులంతా ఆయాజిల్లాలలో ఆయావిషయాల భోగట్టా సేకరించి, తీసుకొనిరా ప్రార్థితులు.

గ్రామ ఆరోగ్యం, పాటలధరలు, సాముదాయిక భూములు, నీటివసతులు ద్రయినేజి, వ్యవసాయ పశుశాఖాకమిటీ:-

వడ్డె శోభనాద్రి, (ప్రెసిడెంటు) రావిపాటి మహానంద, అంచె జగన్మోహనరావు, యస్. సోమయ్య, అలపాటి సాంబయ్య, లింగంనేనినుటుంబరావు, హరికృష్ణచౌదరి, సీయల్. నరసింహారెడ్డి, కె. వి. రామకృష్ణారెడ్డి, యేజంట్ల శ్రీరాములు, గోలేటి జోగిరాజు, కామినేని వెంకటరత్నంగార్లు.

అగ్రికల్చరలు యిన్‌కంటాక్సు అండ్ ల్యాండు రెవిన్యూకమిటి:

గొట్టిపాటి బ్రహ్మయ్య, అధ్యక్షులు:— చేగిరెడ్డి బాలారెడ్డి, గోగినేని లక్ష్మీనారాయణ, నరసింహదేవర సత్యనారాయణ, కాశీనాథుని పూర్ణమల్లి ఖార్జునుడు.

అటవీశాఖ కమిటీ

చేగిరెడ్డి బాలిరెడ్డి (ప్రెసిడెంటు) రావిపాటి మహానంద, కిల్లి అప్పలనాయుడు, మార్ని నరసన్న, పుసులూరి కోదండరామయ్య, దుక్కి సూర్యనారాయణరెడ్డిగార్లు.

ఈ కమిటీలన్నింటిలోనూ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ఎక్స్ అఫిషియో మెంబర్లుగా ఉంటారు.

బళ్లారి అనంతపురం కరువు

మంత్రిగారి సంచార ఫలితంగా ప్రత్యేకసౌకర్యాలు

మదరాసు, ఆగస్టు 17: బళ్లారి అనంతపురం జిల్లాలలో క్షామ పరిస్థితులను స్వయంగా చూచుటకై రివెన్యూ మంత్రిగారు ఆ ప్రాంతాల సంచారంచేసి ఉద్యోగుల తోను తదితరులతోను చర్చించి, తత్ఫలితంగా యీ దిగువ సౌకర్యాలు ఉత్తరువు చేసినట్లు ప్రభుత్వంవారు ప్రకటించిరి:—

ఇతర ప్రాంతాలకన్న ముందుగా సహాయం పొందనగినివిగా యీ దిగువ తాలూకాలు ఎంచబడినవి. కల్యాణదుర్గం, మడకశిరా, ధర్మవరం, రొద్దం, కదిరి, అనంతపురంజిల్లా, రాయదుర్గం, శిరిసుప్ప, బళ్లారి, ఆలూరు, కుడ్లిగి తాలూకాలు-బళ్లారి జిల్లాలో అవసరమయితే యితర ప్రాంతాలు కూడ వీటికి చేర్చుటకు కలక్టరులకు అనుమతి ఒసంగబడెను.

ఆడవులందు కొండప్రాంతాల గడ్డి సేకరించి పంపుటకు, కృష్ణ, కర్నూలు జిల్లాలలో కసవుపండే ప్రాంతం ఎక్కువ చేయుటకు ఫారస్టు కన్సర్వేటరుగారు కోరబడిరి. కసవు డిపోలసంఖ్య ఎక్కువ చేయబడును. పంచాయతీ అడవులలో వుచితంగా పశువులు మేసుకొనుటకు 4 నెలలవరకు అవకాశమిచ్చి, మేపించేవారిని హింసించరాదని గ్రామ కరణాలకు ఫారస్టు గార్డులకు వుత్తరువుచేసిరి. కసవు గడ్డి రవాణాకు ఎక్కువ సౌకర్యాలుచేయ రైల్వే అధికార్లు కోరబడిరి. పనిచేయలేని వారికి కూలిచాలక యెక్కువ ఆశ్రితులు గల పేదవారికి ఆ ప్రాంతాలలో ధాన్యం లేమనుతోబాటు రోజుకు పెద్దలకు 0-2-0, పిల్లలకు 0-1-3 వుచితంగా యిస్తారు. సంఘసేవకుల సహాయంతో బిడ్డలకు వుచిత భోజన శాలలు తెరవబడును.

ధాన్యం కాక యితర వస్తువులు సరసమైన ధరలకు విక్రయింపదు కాణాలు సంఘసేవకులచే పెట్టింతురు.

ఎక్కువ మందికి పనికలిపించే రోడు, కాల్వ, చెరువు, నూతుల పనులు యెక్కువగా ప్రారంభించబడును. అందు నీటివసతి యెక్కువచేయు పనులు ముందుగజరుగును. చెరువుగర్భాలలో ప్రభుత్వంవారి ఖర్చులో నూతులు త్రవ్వించెదరు. కంట్రాక్టరులు తప్పుడు గజం కొలతలు ఉపయోగించకుండ వారింపబడుదురు.

బళ్లారి, అనంతపురంజిల్లాలలో రెండు సహాయ సంఘములు ప్రభుత్వోద్యోగులు, శాసనసభ్యులు, బోర్డు అధ్యక్షుడు, సహకార సంఘాధ్యక్షుడు ముగ్గురు యితరులతో నియమింతురు.

తూర్పు ఆఫ్రికానుండి ప్రధానికి వచ్చిన రూ 25000 యీప్రాంతాల వారికి బట్టలు యిచ్చుటకు వినియోగించబడును.

పొన్నేరి తాలూకా ప్రజల అవస్థలు

చెన్నపురి, ఆగస్టు 13: శ్రీ నాయకంటి శంకరరెడ్డి శ్రీ బి. ఎస్. మూర్తిగారలు 9 వ తేదీన ఉదయం మద్రాసులో బయలుదేరి పెంబేటి, మధురపాకం, సత్యవీడు, రాళ్లకుప్పంపాడు, వరదయ్యపాలెం, బత్తలవల్లం, తడగ్రామాలను చూచి, అక్కడి గ్రెయిన్ డిపోలను తనిఖీచేసినారు. వరదయ్యపాలెం, బత్తలవల్లం గ్రామాలకు ఆహారపదార్థాలు సప్లయి వారానికి తగినంత లేనట్లు తెలుసుకొన్నారు. బి. ఎస్. మూర్తిగారు గుమ్మిడిపూడినుంచి మద్రాసు వచ్చేశారు.

కవరుపేటదగ్గర శ్రీ రాజమన్నార్ చెట్టిగారు శంకరరెడ్డిగారిని 10 వ తేదీన కలుసుకున్నారు. ఆరణి, పొన్నేరి, మీంజూరు గ్రామాలను తనిఖీచేశారు. అక్కడ జొన్నలు, రాగులు, బియ్యం కన్న ప్రియముగా ఉన్నవి. రాగులు, బియ్యమూ తీసుకోవాలన్న బీదవాళ్లు మూడింటరెండు భాగాలు రాగులు, జొన్నలు తీసుకోవలసి ఉన్నది. జొన్నలు రాగులు దొరకనందున మైదా రెండుభాగాలు ఇస్తున్నారు. మైదాను బీదవాళ్లు ఉపయోగించుకోలేకుండా ఉన్నారు: జొన్నలు, రాగులు లేని పక్షంలో సగానికిసగం మైదా ఇచ్చిన బాగుంటుందని శ్రీ శంకరరెడ్డిగారు తమ అభిప్రాయంగా చెప్పారు. రాగులు, జొన్నలధర కనీసం బియ్యంలాంటి యెక్కువ ఉండనట్లు చూచినట్లయితే బాగుంటుందని శ్రీ రెడ్డిగారు అభిప్రాయపడుతున్నారు. 10 వ తేదీ రాత్రికి పొన్నేరి తాలూకా సంచారానంతరం మద్రాసు చేరారు. శ్రీ రెడ్డిగారు గవర్నమెంటుకు ఒక నివేదికను సమర్పిస్తున్నారు.

వ్యవసాయదారుల తగవులు

వ్యవసాయపు కూలీలు భూస్వాములకు గల తగవులు పరిష్కరించుటకు పరిష్కర్తలను (పేంబోర్డు) నియమించుటకు ప్రభుత్వంవారికి అధికారం యిచ్చుటకు ఒక చట్టం మదరాసు ప్రభుత్వంవారు చేయనున్నారు.

కాంగ్రెస్ ఎన్నికలరద్దు

ఎ. ఐ. సి. సి. సి ఉత్తరువు

రంగాగారి అభిప్రాయం

బెజవాడ, ఆగస్టు 14: ఆంధ్రదేశములో కాంగ్రెస్ ఎన్నికల సందర్భమున అనేక తప్పులు జరిగినవను ఆరోపణలు గావింపబడగా, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యురాలను శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయా నివేదికను, ఏ. ఐ. సి. సి. ఇన్‌స్పెక్టరు నివేదికను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ వారు విచారించి గుంటూరు జిల్లా ఎన్నికలకును, బెజవాడ పట్టణ ఎన్నికలకును క్రొత్తయేర్పాట్లు చేయవలెనని ఉత్తరువు గావించిరి. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఉత్తరువు పూర్తి పాఠము ఈ దిగువ నొసంగబడుచున్నది:-

ఆంధ్ర దేశములో జరిగిన ఎన్నికల విషయమై శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయా ఆగస్టు 8 తేదీన సమర్పించిన నివేదిక అందినది. ఇందు విషయమై ఏ, ఐ. సి. సి. ఇన్‌స్పెక్టరు ఆగస్టు 5 తేదీని పంపిన నివేదికగూడా చేరినది. ఈ ఎన్నికలలో, ముఖ్యముగా గుంటూరుజిల్లా ఎన్నికలలో అనేక అవకతవకలు జరిగెనని బెజవాడపట్టణములో కాంగ్రెస్ కార్యకలాపములు అధ్వాన్నమైనస్థితిలో నున్నవని ఈ నివేదికలవల్ల తెలియుచున్నది. గుంటూరుజిల్లా కాంగ్రెస్‌కమిటీ ఎన్నికలను, దానికి లోబడియున్న కాంగ్రెస్‌కమిటీల ఎన్నికలను రద్దుచేయుటకు సభవారు యిందుమూలమున నిశ్చయించుచున్నారు. బెజవాడ పట్టణములో ఎన్నికలు జరిగినట్లే తెలియరాలేదు. ఇతరజిల్లాలవారు యేమైన ఫిర్యాదులు చేయవలసియున్నయెడల ఎన్నికల "డిబ్యూనల్ పరిష్కారమునకుగాను వానిని పంపవలెను. గుంటూరుజిల్లాలోను, బెజవాడపట్టణములోను ఎన్నికలకై క్రొత్తయేర్పాట్లు చేయవలెను. ప్రతి నియోజకవర్గము ఒక ఖండముగా నుండులాగున నియోజకవర్గములకు హద్దులేర్పరుచు విషయమును ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెస్‌కమిటీవారు విచారింపవలెనని సభవారు కోరుచున్నారు.

ఏ. ఐ. సి. సి. కార్యాలయ ప్రతినిధుల సహాయముతో ఈపనిని నిర్వర్తింపవలెను. తగినంతముందుగా అందరికిని తెలియజేసి ఎన్నికలు జరుపవలెను. ఈ ఎన్నికలను అజమాయిషీ చేయవలెనని సభవారు శ్రీమతి కమలాదేవిగారిని ప్రార్థించుచున్నారు. ఈ ఎన్నికల విషయమై యేమైనా చెప్పకొనగోరువారు శ్రీమతి కమలాదేవిగారితో చెప్పకొనవలెను."

గుంటూరుజిల్లాలో క్రొత్త ఎన్నికలు జరుపుటకు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీవారు త్వరలో ఏ. ఐ. సి. సి. ఇన్‌స్పెక్టరు నందకొయిలారుగారిని పంపుదురని తెలియుచున్నది. స్వ. వి.

తీర్మానమును అమలు చేసెదరు

పొన్నూరు, ఆగస్టు 15: గుంటూరుజిల్లా కాంగ్రెసు కమిటీల ఎన్నికల విషయమై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు గావించిన తీర్మానముపై యభిప్రాయమడుగగా ప్రొ॥ రంగాగారిట్లు చెప్పిరి:-కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారి ఈ నిర్ణయము నాకెంతమాత్రము సమ్మతము కాదు. రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీవారి వాదమును సరిగా వినకుండా వారు నిర్ణయముగావించిరి. ఐనప్పటికి క్రమశిక్షణమునకు కట్టుబడి యున్నవాడనగుటచే ఆ నిర్ణయమును నేను అమలు చేయుచున్నాను.'

జిల్లాబోర్డులకు, మునిసిపల్ కౌన్సిళ్లకు కాంగ్రెసు ఎన్నికల సంరంభమును కొనసాగించు సంస్థనిమయమై ప్రశ్నింపగా ఒకవారం లోపుగా అందుకు ఖరారాగా యేర్పాట్లు జరుగునని, అంతలోపల గుంటూరుజిల్లా కాంగ్రెసువారులు నామినేషన్లను రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ కార్యాలయమునకు పంపవలెనని ఆచార్య రంగాగారనిరి. (స్వ. వి.)

మంత్రి భక్తవత్సలం

మంత్రి ఎం. భక్తవత్సలంగారు ఆగస్టు 26 నమద్రాసునిడిచి, 27 బెజవాడ సాయంకాలం ఏలూరు, రాత్రి కొవ్వూరు, వెళ్ళెదరు. 28 న బొబ్బిలంక పేరవరం, కొత్తపేట, గన్నవరం, చింతలపల్లి, మాగ్రపురం చూసి రాత్రికి రాజోలు చేరుకొంటారు. 29 న పొదలాడ, కోటగిరి పట్నం, కొడిరిపాడు, ముమ్మిడివరం మున్నగు గ్రామాలు చూసి రాత్రికి అమలాపురం చేర్తారు. 30-న కోటిపల్లి, కాకినాడ, పిఠాపురం, రాజమండ్రి 31-న రామపాదసాగరం రిజర్వాయరు చూస్తారు. వారిలో ప్రాజెక్టులన్నీ చూస్తారు. సెప్టెంబరు 1-న మద్రాసు చేర్తారు.

బస్సు రేట్లు పెంచుట

మోటారుబస్సు సర్వీసులందు రేటు మైలుకి 0-0-6 నుండి 0-0-9 పెంచవచ్చునని, నాలుగణాల తక్కువఛార్జీ దూరానికి ప్రయాణీకులను (అసమర్థులను గర్భిణులు యిత్యాదులను తప్ప) ఎక్కించరాదని ప్రభుత్వంవారు వుత్తరువులు జారీ చేయుదురని తెలియుచున్నది.

హరిజన దేవాలయ ప్రవేశం

అసెంబ్లీలో ప్రశ్నలు

మదరాసు, ఆగస్టు 17: మదరాసు అసెంబ్లీ నేడు గౌ॥ కె. షణ్ముగంపిళ్లైగారి అధ్యక్షతను సమావేశమయినపుడు సభ్యులు చాల తక్కువమంది వచ్చియుండిరి. ముస్లిముసభ్యులు కొందరు హాజరయ్యిరి.

ప్రశ్నోత్తరముల సమయమున, మంత్రి కోటిరెడ్డిగారు 12 దేవాలయములు యీ రాష్ట్రమునందు హరిజనులకు తెరవబడినవని ఎ. బి. పెట్టిగారికి ప్రత్యుత్తరంగా తెలిపిరి. అందు, నందికొట్కూరు, బొల్లవరంలలో (కర్నూలుజిల్లా)లో రెండు మిగిలినవి మధురమీనాక్షి దేవాలయంతో చేరి పదిన్ని అరవదేశంలోని వి. దేవాలయములందు హరిజన ప్రవేశమునకు దేవాలయం ట్రస్టీలు, అంగీకరించుటే గాక, స్థానిక ప్రజలు ఎక్కువమంది అంగీకరించినట్లుగూడ తెలిపినమ్మట ప్రభుత్వంవారు హరిజనులకు తెరువవచ్చునని ఉత్తరువు చేయుదురని ఉపప్రశ్నలకు బదులుగ మంత్రిగారు చెప్పిరి. హరిజనులకు తెరువబడిన దేవాలయములలోనికి వారు వెళుతున్నారనే అనుకుంటాను. ఆంధ్రదేశంలో హరిజనులకు మాత్రమే దేవాలయ నిషేధం గలదు గాని, దక్షిణాదివారు నాడరులనుగూడ నిషేధింతురని తెలిపిరి.

సంగమేశ్వరం దేవాలయం గూర్చి తమకేమి విన్నపం రాలేదనియు, ట్రస్టీలుగ హరిజనులను నియమించుటకు తమకు ఆక్షేపణ లేదనియు నాగప్పగారికి బదులు చెప్పిరి. పశ్చిమ గోదావరిలో ఒక హరిజనుడు దేవాలయం ట్రస్టీగ నున్నాడని బాపినీడుగారుచెప్పిరి. తిరుపతి దేవాలయం హరిజనులకు తెరచుట గూర్చి ఎట్టి విన్నపం రాలేదనియు, తానే అట్టి అవకాశం యిమ్మని ప్రజలను కోరుచు ఉపన్యసించితిననియు మంత్రిగారు తెలిపిరి. ముదుకూరులో హరిజనులు ప్రవేశింపరాదని 144 సెక్షను ఉత్తరువు జారీ చేయబడినట్లు తనకు తెలియదని పి. వెంకటేశ్వర్లుగారికి బదులు చెప్పిరి.

యూరోపియనులను దేవాలయములలోనికి రానిచ్చుచున్నపుడు ముస్లిములను ఎందుకు రానియరాదని ఆన్వీరుగారడుగ, "ప్రత్యేక పరిస్థితులందు యూరోపియనులను రానిచ్చినపుడు ముస్లిములను గూడ రానిత్తురు. ముస్లిముజాతిపై నిషేధం లేదు" అని మంత్రిగారు చెప్పిరి.

క. సుబ్బరావు:—విగ్రహారాధన నమ్మకం లేనివారిని దేవాలయం లోనికి రానిచ్చుట విగ్రహాలను సగులకొట్టుటకా?

మంత్రి:—ప్రత్యేకసందర్భము లట్టివి కావు, వేరే వుంటాయి.

దేవాలయాలందు కమ్యూనిస్టులపై నిషేధం ఉన్నదాయని రజాఖానుగారు ప్రశ్నింప అందరు నవ్వసాగిరి. అట్టిది లేదని మంత్రిగారు సమాధానం చెప్పిరి.

ఈప్రభుత్వం వచ్చినతరువాత పై 12 దేవాలయములలో రెండింటికి అనుమతి ఒసంగబడెను. ఇంకోదానికి (నెల్లూరు వేణుగోపాలస్వామి దేవాలయం) అనుమతించితిమికాని యింకా తెరచిరో లేదో తెలియదని వేరొకరిప్రశ్నకు బదులుచెప్పిరి.

హిందూ ధర్మాదాయముల బోర్డును ఆంధ్రకు వేరుగ అరవదేశానికి వేరుగ విభజించమని విన్నపం వచ్చిందాయని సలాం సాహెబుగారడిగిన ప్రశ్నకు లేదని సమాధానం వచ్చెను. కాని అడుగదలచిన సలాంగారు సభకు రానందున ఆప్రశ్నకు అవకాశం లేకపోయింది.

నౌకా కార్మికుల సమ్మె

సిందియా కంపెనీ పరిస్థితులు

బెజవాడ, ఆగస్టు 15: తమ కోర్కెలు గనక నోటీసందిన 15 రోజుల్లో కొనసాగకపోతే సమ్మె నారంభిస్తామని విశాఖపట్నంలోని సిందియా నావిగేషన్ కంపెనీవారి పనివాండ్రు అధికారులకు నోటీసునంపారు.

వేతనమట్టాలను వృద్ధిచేయాలనీ, అలవెన్సులివ్వాలనీ ప్రాబిడెంటుఫండు నుంచాలనీ వీరి కోర్కెలు. 2500 మంది పనివారలలో 2300 మంది సమ్మె చేయడానికి ఓటు చేశారు.

రాజ్యాంగపరిషత్తు అధ్యక్షత

బొంబాయి, ఆగస్టు 15: రాజ్యాంగ పరిషదధ్యక్షత పదవికి ఎవరిని నిలబెట్టాలి? అన్న విషయమై నేటి సమావేశంలో కాంగ్రెసు రాజ్యాంగ నిపుణుల సంఘము ఇష్టాగోష్ఠిగా చర్చించిందని, తెలుస్తున్నది.

కాని ఈ విషయమై కమిటీవారు ఏవిధమైన నిర్ణయమూ చేయలేదు, కాంగ్రెసు వర్గాలు కూడా ఈ ప్రసక్తి వచ్చినప్పుడు మౌనం వహిస్తున్నవి. కాని పరిషత్ సభ్యులలో అందరికంటే ఎక్కువ పరిజ్ఞానులైన వారినే అధ్యక్ష పదవికి నిలబెట్టాలని సామాన్యంగా అందరికీ ఒక అభిప్రాయం ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో సర్ హరిసింగ్ గౌర్, ఫజ్లూల్‌హక్, టి. ప్రకాశంగారల పేర్లు వినవస్తున్నవి.

ఆంధ్ర జాతీయ విజ్ఞాన పరిషత్

ప్రథమ సమావేశ తీర్మానాలు

ఆంధ్ర జాతీయ విజ్ఞాన పరిషత్తు ప్రథమ సమావేశం 11 తేది బెజవాడ ఆంధ్రరత్న భవనంలో జరిగింది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు ఆచార్య రంగాగారు పరిషత్తు ఆశయ, కార్యక్రమముల గురించి వుపన్యసిస్తూ "జాతీయో

ఆంధ్ర హరిజనులు కావలెను

"బస్సులకు లారీలకు బాడీలు కట్టుటకు ఆంధ్ర హరిజన వడ్రంగులు కావలెను. వేతనములతోపాటు ఉచిత వసతి గృహవదుపాయములు చేయబడును. యోగ్యతను బట్టి వేతనములు నిర్ణయించబడును."

వివరములకు:

శ్రీ మారుతీ ఇంజనీరింగు వర్క్సు, ఇంజనీర్సు అండు బస్ బాడీ బిల్డర్సు, 9/344, మునిసిపల్ ఆఫీసురోడ్డు, బెజవాడ.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

శీకాయ సప్లై చేయుటకు టెండరు

1946 సెప్టెంబరు, అక్టోబరు మాసములలో 70 టన్నుల శీకాయ సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలు చేసి, కవరుమీద, "GS/OR/252 of August 1946" అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పార్కు టౌన్ రైల్వే స్టోర్సు మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద కాపీకి రు 1/- వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మణియార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యావత్తు, రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ అడ్రెసుకే పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే ఆఫీషియల్ రశీదును చూపించి, దిగువసంతకముదారుని ఆఫీసులో టెండరు ఫారము, సరుకు సప్లయికి సంబంధించిన మరతులు నిబంధనలు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన టెండర్లను తీసుకొను ఆఖరు తేది 9-9-46 సాయంత్రము 3 గంటలు.

Madras 16-8-46 } Dy. GENERAL MANAGER, (Grain Shops)

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నువ్వులనూనె సప్లై చేయుటకు టెండరు

1946 సెప్టెంబరు, అక్టోబరుమాసములలో 300 టన్నుల నువ్వులనూనె సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలుచేసి, కవరుమీద, GS/OR/86 of August 1946 అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను. మద్రాసు, పార్కుటౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద కాపీకి రు 1/- వంతున చెల్లించి టెండరుఫారములు తీసికొనవచ్చును. టెండరుఫారము ఖరీదుక్రింద పంపే మణియార్డర్లు, పోస్టల్ ఆర్డర్లుయావత్తు రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ అడ్రెసుకు పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే ఆఫీషియల్ రశీదును చూపించి, దిగువసంతకముదారుని ఆఫీసులో టెండరుఫారము, సరుకు సప్లయికి సంబంధించిన మరతులు నిబంధనలు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరుఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన టెండర్లను తీసుకొను ఆఖరు తేది 27-8-46 సాయంత్రము 3 గంటలు.

Madras 13-8-46 } Dy. GENERAL MANAGER, (Grain Shops.)

నోటీసు

ఇటీవల కొద్దిరోజులవరకు మా యెస్టేటులో గుమాస్తాగా పనిచేసిన రాజమండ్రి వాస్తవ్యుడు విశ్వనాథ నరసింహంగారు నన్ను నష్టపరచి నా యెస్టేటువల్ల నావల్ల అక్రమపు లాభముపొందవలె నన్న దురుద్దేశ్యముతో ప్రవర్తించుచు, కోర్టు వ్యవహారములలో అవసరమని నాకు సమ్మతముగా మాటలు చెప్పి సమ్మతముతో యున్నట్లు నటించుచు, కొన్ని తెల్లకాగితములమీదను కొన్ని తెల్లకాగితములమీద అంటించియున్న చిల్లరమీదను నానేల సంతకములు చేయించుకొని తీసికొనియుండెను. ఆయన మోసము గ్రహింపజాలక ఆయన చెప్పిన ప్రకారము సమ్మి దస్కతులు పెట్టియుంటిని. ఇటీవల ఆయనను యుద్యోగముసుండి తొలగించితిని. ఆ కారణముచేత నా మీద యీర్ష్య వహించి నన్ను నష్టపరచవలె నని నావల్ల మోసగించి తీసుకొనిన కాగితములపై ధోర్జరీగా పూర్తిగా క్రమపు లాభము పొంద ప్రయత్నముచేయుచున్నట్లు వారువల్ల తెలియవచ్చుచున్నది. అట్టికాగితములు యేవియు చెల్లనేరవు. మరియు కోర్టుకు సంబంధించిన వ్యవహారములకు యుపయోగించు ముఖ్యమగు కాగితములు దస్తావేజులు పట్టిక నకళ్లు యిండ్లను భూములకు సంబంధించిన ముఖ్యమయిన కాగితములు కూడా తీసుకెళ్లినాడు.

మైదవోలు బుచ్చిపాపయ్యపంతులు, 14-8-46. రాజమండ్రి.

మద్రాసు అసెంబ్లీ

బడ్జట్‌డిమాండ్లపై చర్చ

శుక్రవారం సమావేశ వివరాలు

[మద్రాసు అసెంబ్లీబడ్జటు డిమాండ్ల చర్చ నిమిత్తం శుక్రవారం 16వ తేదీసమావేశమైనప్పుడు ప్రశ్నల అనంతరం, గురువారం ప్రారంభమైన అటవీ శాఖడిమాండుపై చర్చ ముగిసింది. పి. వెంకటేశ్వర్లు, ఎ. బి. సెట్టి, నటేశన్ కాశేశ్వరరావు, బాపినీడుగార్లు మాట్లాడారు. వీరి ఉపన్యాసభాగాలు శనివారం పత్రికలలో ప్రకటింపబడినవి. తరువాత పైడా వెంకట నారాయణ, ఎ. రాయప్ప మున్నగువారు మాట్లాడారు. కరంత్‌గారు చర్చకు సమాధానం ఇచ్చారు. ఈ డిమాండు ఆమోదింపబడిన తరువాత రిజిస్ట్రేషన్, మోటారు రవాణాల డిమాండ్లపై చర్చజరిగింది. మోటారు డిమాండుపై చర్చముగియకనే సభ శనివారానికి వాయిదాపడింది. శుక్రవారం మధ్యాహ్నంచర్చ వివరాలు ఈదిగువ ప్రకటిస్తున్నాం.]

పైడా వెంకటనారాయణ పశువులకు మేత ఎక్కువగ అడవులనుండి తెప్పించి పశువులను రక్షించాలనిరి. అడవులను పెంచకుండినచో త్వరలో అన్నివిధములగు కాటకములు రాగవలనియు, విశాఖపట్నం అడవులలోనున్న లమ్మశింగివంటి ప్రదేశం వేసంగి నివాసంగా మార్చినచో చాల ఉపయుక్తంగ నుండుననియు సూచించిరి.

కోసలరాంగారు ప్రసంగించిన పిమ్మట రాయప్పగారు మాట్లాడుచు తోళ్లపరిశ్రమకు ఉపయోగించు వాటిలు బారుక్ ధర విపరీతంగా పెరిగింది గనుక అడవులలో పీలయిన్నిచోట్ల యీ చెట్లను పెంచడం అవసరమనిరి. అనంతపురంజిల్లాలో నున్న రెండు అడవులలో చెట్లునాశనమయి రాళ్లుమట్టి మిగిలినవి. కనుక, తిరిగి ఆ అడవులను పెంచాలనిరి.

జమీందారీ అడవులను తీసుకోండి

శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు ఇల్లా చెప్పారు:—

రాష్ట్రంలో కట్టెలకరువు తీర్చటానికైనా ప్రభుత్వంవారు అడవులన్నీ తమ చేతుల్లోకి తీసుకోవాలి. తంజావూరునుంచి వేదారణ్యందాకా సరుకు చెట్లునాటాలి. అడవుల నరకటంలో ఎంత ఉత్సాహం ప్రభుత్వం చూపిస్తారో అడవుల నాటటంలోగూడా శ్రద్ధతీసుకోవాలి. జమీందారీ అడవులన్నీ ప్రభుత్వం తీసుకోవాలి. తిరుపతి దేవస్థానం అడవిని తీసుకుంటే చెన్నపట్నానికి కట్టెల కరువు తీరిపోతుంది. గడ్డి పెంపకంలోనూ, అడవుల పెంపకంలోనూ ప్రభుత్వ విధానమేమో ఇవాళ చెప్పాలి. అడవులశాఖ ఖర్చు పెరిగిపోయింది. ఏది ఎల్లా ఎందుకు ఖర్చు చేస్తున్నారో తెలుస్తేనేగాని నా ఓటు ఈ డిమాండుఖర్చుకు ఎందుకు ఇవ్వాలి. బంగారపుగుడ్లు పెట్టే బాతును బ్రతకనివ్వండి. దాన్ని చంపెయ్యకండి. బ్రతకనిస్తే కావలసినంత బంగారాన్ని మనకు ఇస్తుంది.

పొన్నుస్వామి గౌండర్‌గారు అడవులను సవ్యంగా ఉపయోగించుకోవాలన్నారు. శ్రీ పళనిస్వామి గౌండర్ అడవులవల్ల ఎక్కువ రెవెన్యూ సంపాదించాలన్నారు.

తాతలనాటి శాఖ

శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారు ఇల్లా చెప్పారు:—1882 లో ఫారెస్టు కోడు తయారైంది. అది తాతలనాటి కోడుగా ఉంది. దాన్ని పూర్తిగా సాధ్యమైనంత త్వరలో సవరించాలి. ఫారెస్టు విషయమై ప్రభుత్వ విధానాన్ని తెలియ జెయ్యకుండా ఉండడంవల్ల, వారి పనినిగూర్చి సరిగ్గా విమర్శించడం కష్టం. రాయలసీమ జిల్లాలను క్షామంనుంచి రక్షించాలంటే నీటి పారుదలను, ఫారెస్టులను అభివృద్ధి చెయ్యాలి. బళ్లారి జిల్లాలో అడవులను యథేచ్ఛగా కొట్టివెయ్యడంవల్లనే నిరంతరమూ, అనంతపురం బళ్లారి మండలాలకు క్షామం దాపురిస్తోంది. కనుక ఒక నిర్దిష్ట కార్యక్రమము ననుసరించి పనిచెయ్యకపోతే క్షామం తప్పదు. నీటి పారుదల వసతులు పెరగాలంటే వానలు ఎక్కువ కురియాలి. వానలు ఎక్కువ కురియాలంటే అడవుల పెంచాలి. ఈశాఖ అధికారులు లంచగొండివాళ్లు సోమరిపోతులుగానూ ఉన్నారు. ఆహారాభివృద్ధికి, ఉచితంగా ఫలపుష్పాలను పోషించడానికి, ఆకు ఎరువు తెచ్చుకోవడానికి ఉచితంగా పర్మిట్లు ఇవ్వాలి. ఇది జరగకపోతే సస్యాభివృద్ధి జరుగనేరదు." వేలుస్వామి గౌండర్, లక్ష్మీకాంతం, శంకరయ్యశర్మగారలు మాట్లాడారు.

కుమారస్వామిరెడ్డిగారు ఏజెన్సీ ప్రాంతాలలో కొండజాతులవారిచేత కూలిఇవ్వకుండా అడవులు కొట్టిస్తున్నారు. అక్కడ నివసించే ప్రజలను అధికారులు చాలా అవస్థలు పెడుతున్నారు. ప్రజల అవస్థలను తీర్చాలన్నారు. అంతటితో సభ వారు ఫలహారాలకు లేచారు.

గౌ॥ కరంత్‌గారి సమాధానము

అడవులశాఖ డిమాండుపై జరిగిన చర్చకు సమాధానంగా ఆటవికశాఖామంత్రి గౌ॥ బిక్కిన వీరాస్వామిగారు అనివార్య కారణాలవల్ల రాలేకపోయినందున సభవారు ఫలహారానంతరం శుక్రవారం మధ్యాహ్నం సమావేశమైనప్పుడు గెజెట్డ్ యాశాఖామంత్రి గౌ॥ కె. ఆర్. కరంత్‌గారు ఇల్లా సమాధానం చెప్పారు: ప్రభుత్వంవారికి ఒక విధానం అంటూ ఉన్నదా లేదా కొందరు విమర్శించారు. ఈ ప్రభుత్వంవారికి వారి ఆదర్శములు, వారి ఉద్దేశ్యాలు ప్రత్యేకంగా ఉన్నాయనీ, వచ్చేబడ్జటులోపున క్రమేణ వాటికి రూపునిచ్చి, పనిచెయ్యటానికి ప్రయత్నించగలవనీ చెబుతున్నాను. దేశపు వైశాల్యంలో 100-కి 20 వంతులు అడవులు ఉండాలన్నమాత్రమే రాష్ట్రానికి వర్తించాలి. ఇక అడవులను జమీందార్లూ, వాళ్లూ ఏదో శాసనం వస్తుందనేభయంతో నరికేస్తున్నారన్న సంగతి ప్రభుత్వానికి తెలిసినదే. గౌరవనీయులైన మా ప్రధాని తెలిసినమేరకు అడవులు కొట్టెయ్యడాన్ని నిషేధిస్తూ ఈ సమావేశం ముగిసేలోపునే ఒక శాసనాన్ని తీసుకురానున్నామని పునశ్చరణ చేస్తున్నాను. బళ్లారి, అనంతపురం ప్రాంతాలలో చెట్లబెరదువలిచి, చెట్లను ఎల్లా చంపేస్తున్నారో చూస్తే నాకే హృదయం ద్రవించిపోయింది. దీన్ని తప్పకుండా నిషేధిస్తాము.

అడవుల పెంపకం

అడవులను పెంచే విషయాన్ని ప్రభుత్వంవారు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. అందుకోసం ఒక స్పెషల్ ఆఫీసరును నియమించారు. అతను చాలా సూచనలుచేశాడు. ప్రయివేటు ఫారెస్టులు కొనెయ్యాలనే సూచన అందులో ఒకటి అది వెంటనే సాధ్యంగాకపోవచ్చు. అయితే వాటిపై కంట్రోలు గట్టిగా అమలుచెయ్యవచ్చు. ఇంతవరకు ఫారెస్టు యాక్టు ఉల్లంఘనకు శిక్షించే నిబంధనలేదు. ఆ విషయాన్ని గట్టిగా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ఫారెస్టు కంట్రోలులోకి మరికొన్ని భూములు తెచ్చే విషయంగూడా ఆలోచనలో ఉన్నది.

ఫారెస్టు పంచాయితులు

ఫారెస్టు పంచాయితులు తిన్నగా పని చెయ్యడంలేదనీ, ఫారెస్టు డిపార్టుమెంటు క్రిందనే వీటిని తీసుకురావాలనే సూచనను గూడా గట్టిగా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ప్రజలుగూడా అభిప్రాయాలను మార్చుకోవాలి. ముందూ వెనకా చూడకుండా చెట్లు నరికెయ్యరాదు. రోడ్డుప్రక్కన ఉండేచెట్లను, వాటినీ గూడా కట్టెలకోసం జనం కొట్టేస్తున్నారు. అడవుల నాశనానికి విధానంపు నర్విమర్శ చెయ్యవలసిందే. మా మలబారు 250-280 అంగుళాలవాకా అమితమైన వర్షంపడుతోంది. అక్కడ అడవులు కొట్టేసి మరొకచోట నాటిస్తేమాకు వచ్చే వర్షాపవనాలను ఇంకొకచోటికి మార్చగలమేమో ననీ, ఆ విధంగా వృథాగా నీరు సముద్రానికి పోకుండా దేశంలోనే ఉండేట్టు చెయ్యవచ్చుననీ నేను ఆశపడుతూ ఉంటాను. సరుకుచెట్లు హెచ్చుగా నాటే సంగతి గూడా ఆలోచిస్తున్నాము.

మంచి గంధం-తంగేడు

తంగేడు బెరడులను ఎందుకు తోళ్ల పరిశ్రమకు ఉపయుక్తంగా చెయ్యరాదని శ్రీ రాయప్పగారు విమర్శించారు. తప్పకుండా ఆ విషయాన్ని ఆలోచిస్తాము. మైసూరు తిరువాంకూరు మున్నగుచోట్ల వేప, మంచి గంధంచెట్లల్ల అన్ని పరిశ్రమలు తులకూనకుంటే సబ్బులాగా ఈ రాష్ట్రం ఉన్నదేమని విమర్శించారు. నిజంగా ఈ విషయాలన్నీ తప్పకుండా విమర్శ చేయిస్తాము.

రాయలసీమలో గడ్డికరవు

ఇక గడ్డికరువును గూర్చి అడవులలో ఇంకా గడ్డిని పెంచటానికి ప్రతిపాదనలు ఉన్నవి. ఇప్పుడు రాయలసీమలో గడ్డిలేక పశువులకు చాలా ఇబ్బందిగా ఉంది. బెజవాడ నల్లమలై అడవులనుంచీ స్పెషల్ ట్రయిన్లలోనూ, వేగన్లద్వారానూ రవాణా చెయ్యటానికి ఉత్తర్వులు వేశాము. అయితే భారత ప్రభుత్వంవారు, రయిల్వే వారుగూడా వాగన్లభారత ఉన్నదనీ వాగన్లు గడ్డికిస్తే ఆహారపదార్థాల రవాణాకు ఆటంకములుఅనీ అడ్డుచెప్పారు. ఈ విషయమై శ్రద్ధతో పనిచేస్తున్నాము. ఫారెస్టు ప్రత్యేకోద్యోగిగా నియమించాము.

కర్ర గుంజలు

కట్టెలకరువు సంగతీ దాన్ని నివారించవలసిన సంస్థలను ప్రభుత్వానికి బాగా తెలుసు. విక్టోరియా జుబ్లీ అలంచనగా కర్ర గుంజలు పెట్టడానికి 1941-42 లో 1,45వే గుంజలు మాత్రం తయారైనయిగాని తర్వాత ఏమీ జరగలేదు. 18,000 చ. మైళ్ల అడవిని పాలిస్తూ ఉన్నశాఖకు ఈ సంఖ్య గొప్పనిరాశ. ఈ విషయంగూడా ప్రభుత్వంవారు ఆలోచిస్తారు.

సిబ్బంది ఖర్చు

ఈ శాఖలో సిబ్బందిక్రింద హెచ్చు ఖర్చు అవుతోందన్న ఆరోపణను సావధానంగా ప్రభుత్వంవారు ఆలోచిస్తారు. ఇక ఉద్యోగాలలో చిన్న ఉద్యోగాలకు పరీక్షలే మీ అక్కర్లేదు కాబట్టి హరిజనులకు హెచ్చు ఉద్యోగాలే ఇవ్వవచ్చు. పెద్ద ఉద్యోగాలకు ఒక నిష్పత్తి ఉంది. ఆప్రకారం ఉద్యోగాలు లేవంటే అభ్యర్థులు తగినంతగా రావటం లేదన్నమాట. ఈవిషయంగూడా ఆలోచిస్తాము. 1943 వరకుఉన్న గెజెటెడ్ 43 గెజెటెడ్ ఉద్యోగాల్లో ముగ్గురు ముస్లింలే ఉన్నారు. 43-46 మధ్య తీసుకున్న 14 గురిలో 4 గురు ముస్లింలే. మామూలుగా 12 కు ఇద్దరినే తీసుకోవాలి. అందువల్ల ఈమధ్య జరిగిన మార్పు ముస్లింలకు తృప్తికరమేకావచ్చు. ఇక కొండజాతులవారికి తగిన సౌకర్యాల విషయం వచ్చే బడ్జటులోపున ఆలోచిస్తాము."

ప్రతిపక్ష నాయకులు రానందున, కోత తీర్మానం ఉపసంహరించుకున్నట్లేనని స్పీకరు అన్నారు. డిమాండు ఆమోదింపబడింది.

రిజిస్ట్రేషనుశాఖ డిమాండు

రిజిస్ట్రేషనుశాఖకు రూ 417600 గ్రాంటు నొసగాలని న్యాయశాఖామంత్రి శ్రీ కే. భాష్యంగారు ప్రతిపాదించారు.

ఆ మొత్తంలో వందరూపాయలు తగ్గించమని ఒకకోత తీర్మానం శ్రీ పి. వెంకటేశ్వరులుగా ప్రతిపాదిస్తూ యిల్లా, నుడివారు. వెయ్యిరూపాయలకు తక్కువ పత్రాలను రిజిస్టరుచేసే వీరజనుల మీదే యీ రిజిస్ట్రేషను పన్ను భారం ఎక్కువగా పడుచున్నది. అదిగాక రిజిస్ట్రేషను శాఖోద్యోగుల మామూళ్ల పద్ధతివల్ల ప్రజలు చాలా అవస్థపడుచున్నారు.

పెద్ద ఉద్యోగుల జీతాలకు స్వల్పజీతగాంట్ర జీతాలకు అపారమగు వ్యత్యాసం ఉంది. వీటినన్ని ప్రభుత్వంవారు విచారణచేసి సర్దవలెనని కోరుతున్నాను.

శ్రీ ఏ. బి. సెట్టిగారు మాట్లాడుతూ దస్తావేజులు వ్రాసేవారు రాష్ట్రంలో దాదాపు 600 మంది కలరనియు వారిలో అనేకులు సమర్థులు కాకపోవడంవల్ల వారు వ్రాసే దస్తావేజులు వ్యాజ్యాలకు కారణమగుచున్నవనియు, అట్టివారికి తగు శిక్షణం యివ్వడం అవసరమనియు తెలిపారు.

శ్రీ ఏ. వైద్యనాథయ్యరుగారు ప్రసంగిస్తూ పెద్ద ఉద్యోగులకు చిన్న నౌకర్లకు జీతాల తేడా అతి ఎక్కువగా ఉందనీ పెద్ద ఉద్యోగస్థుల జీతాలు తగ్గించి క్రింది ఉద్యోగుల జీతాలు పెంచడం చాలా అవసరమనీ యీ వ్యత్యాసము తొలగించుటకు వీలయ్యే విధంలో యిక మీదట ఆయవ్యయ పట్టికలు తయారు కావాలనీ కోరారు.

శ్రీ పెరియస్వామిగారు హరిజనులకు రిజిస్ట్రేషను శాఖలో ఎక్కువప్రాతినిధ్యం యివ్వాలని విన్నవించారు.

శ్రీనివర్తి వెంకటసుబ్బయ్యగారు ఉపన్యసిస్తూ రిజిస్ట్రేషను శాఖయందు లంచగొండితనం అతి యెక్కువగా నుందనీ దానిని అణగద్రొక్కుటకు ప్రభుత్వం కఠిన చర్యలు గైకొనవలెననీ చెప్పారు.

న్యాయ శాఖామంత్రి సమాధానం

న్యాయశాఖామంత్రి శ్రీ కే. భాష్యంగారు విమర్శలకు యీరీతిగా సమాధానం చెప్పారు. రిజిస్ట్రేషను శాఖలో విశేషంగా లంచగొండితనము ప్రబలియున్నదని సభ్యులు ఆరోపణలు చేసియున్నారు. మొత్తంశాఖమీద సగటునవీనో ఆరోపణలు చేస్తే వాటివిషయమై చర్య తీసుకోడం సాధ్యంకాని పని. ప్రత్యక్ష నిదర్శనంతో ఆరోపణలు చేసేయడల చర్య తీసుకోటానికి వీలగును. ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరిస్తారని ఆశిస్తున్నాను.

కొత్తగా 6 రిజిస్ట్రేషను ఆఫీసులు యెక్కువ చేయడమైనది. ఇంకా 19 ఆఫీసులు తెరవటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రిజిస్ట్రేషను ఆఫీసర్లు పర్యటనచేస్తు పనులు నిర్వహించాలనే సూచనను అంగీకరించుటకు కొన్ని యిబ్బందులు కలవు.

అన్నిశాఖలలో తక్కువ జీతగాండ్ర జీతాలను పెంచుటగూర్చి ఆలోచించుటకు ముగ్గురు మంత్రులుగల ఒక ఉపసంఘమును ప్రభుత్వంవారు నియమించియున్నారు. చిన్న ఉద్యోగుల జీతాలను పెంచే విషయమును యీ కమిటీ త్వరలోనే శిఫార్సుచేయును. ఉద్యోగుల కోర్కెలన్నిటినీ తృప్తిపరచాలంటే ప్రభుత్వం రివిన్యూ అంతా చాలకపోవచ్చును. ఎంతవరకు జీతాలు పెంచుటకు సాధ్యమనునో ఆ విషయమును పైకమిటీ నిర్ణయించగలదు. దస్తావేజులు వ్రాసేవ్యక్తులకు శిక్షణమివ్వాలని సూచింపబడినది. కాని న్యాయవాదుల మూలాన యీ పని జరుపుకుంటే ఎట్టి కష్టం ఉండదు.

రిజిస్ట్రేషనుశాఖలో హరిజనులకు ప్రాతినిధ్యం యిచ్చే విషయమై ప్రభుత్వం సానుభూతితో ఆలోచించగలదు. హరిజనులకు ఉద్యోగాలు యివ్వటానికి వారు కనీసం యస్. యస్. యల్. సి. మాత్రమే పాసైనా చాలుననే నియమం ఉన్నప్పటికి ఎక్కువమంది రాకున్నారు. రిజిస్ట్రేషనుశాఖ ఉద్యోగం వారికి అంతగా ఆకర్షణీయముగా నుండలేదేమో అన్నారు.

కోత తీర్మానం ఉపసంహరించడం జరిగినమీదట రిజిస్ట్రేషనుశాఖకు రు 4117600 గ్రాంటు ఆమోదింపబడెను.

అనంతరం రవాణాశాఖ మంత్రి రాఘవమీననుగారు మోటారుబండ్ల చట్టం అమలుజరుపుటకు గ్రాంటు రూ. 3,54,800 యిమ్మని ప్రతిపాదించిరి.

పి. వెంకటేశ్వర్లుగారు ప్రభుత్వవిధానమును విమర్శించుటకు రూ. 100 కోతను ప్రతిపాదించిరి.

మోటారు సర్వీసులన్ని స్థానిక సంస్థలు తీసుకోవాలనియు, ప్రయాణీకులకు యెక్కువ సౌకర్యాలివ్వాలనియు సూచించిరి. ప్రస్తుతం గ్రామాలందు డ్రైవరుల కండక్టరుల జీతాలు చాలననిరి. బి. ఐ. మునిస్వామిపిళ్లైగారు గ్రామవాసులు కొందరినిరీజియనల్‌ట్రాన్సుపోర్టులో సభ్యులుగ నియమించినచో ప్రయాణీకుల కష్టాలు ప్రభుత్వానికి తెలియగలవనిరి. ఛార్జీలెక్కువచేసే ప్రయాణీకులకు సౌకర్యాలు యిచ్చుటలేదనిరి. సర్వీసులన్ని ప్రభుత్వంవారు వశపరచుకోవాలనిరి.

బి. గోపాలరెడ్డిగారు కమ్యూనికేషన్సు డిపార్టుమెంటు క్రొత్తగ స్థాపించి, మోటారు రవాణాశాఖ దీనికి చేర్చాలనిరి. జిల్లా ట్రాఫికు బోర్డులు ఎత్తివేయుట పొరబాటు. మోటారులపై అధికారం పోలీసు కెందుకివ్వాలి. ఇతరశాఖల ఉద్యోగులు అంతకన్న శ్రద్ధగ ఆ పని చేయగలరు. పెట్రోలు రేషనింగు తొలగించాలని సూచించిరి.

ఎ. కాశేశ్వరరావుగారు మోటారు సర్వీసులు ప్రభుత్వంవారు వశం చేసుకుంటే చాల రాబడి వచ్చునని, దాన్ని బట్టి బడ్జటు క్రొత్త పద్ధతులలో నిర్ణయించి ప్రాత బురాక్రటికి పద్ధతి విడువాలనియు సూచించిరి. బస్సులు మున్నగు పెద్ద వ్యాపారాలు ప్రభుత్వంవారు వశం చేసుకుంటేనే, ధనికవర్గ ప్రాబల్యం తగ్గును లేకున్నదానితోపాటు కమ్యూనిజంకూడా దాపురించి నానాచికాకులు కలుగునని సూచించిరి.

కె. వరదాచారిగారు, కేంద్రప్రభుత్వంవారు రైలురోడురవాణాపోటీ విషయంలో అనుసరించుచున్న విధానము బట్టి, మోటారుసర్వీసులను పూర్తిగ రాష్ట్రప్రభుత్వంవారు వశం చేసుకొనేందుకు వీలున్నదా యని సందేహపడిరి. ప్రభుత్వంవారు కార్పొరేషను స్థానిక సంస్థలు యీసర్వీసులను నడిపించి రాబడి వృద్ధిచేసుకోడం మంచిదేననిరి. పోలీసువారి అత్యాచారాలు ప్రయాణీకుల అసౌకర్యాలు తొలగుటకు అదే మార్గమనిరి. నాచప్పగౌండర్, కనియప్పన్‌గార్లు కూడ యిల్లే సూచించిరి.

ఎ. వైద్యనాథయ్యర్‌గారు మోటారు లారీలలో సామానులు దొంగతనంగా జిల్లానుండి యింకో జిల్లాకు రవాణాచేసి చాలడబ్బు తీసుకుంటున్నారనియు, ప్రభుత్వంవారు యీ సర్వీసులన్ని వశంచేసుకొని తాము యీ చీకటిబజారు వ్యామోహంలో పడక రవాణారేట్లు తగ్గించాలనిరి. యుద్ధకాలంలో 20 బస్సులున్నవారికే సర్వీసు నడిపే లైసెన్సుయిచ్చిరి. ఇపుడట్టి నియమం అనవసరమనిరి. ఈ నియమంవలన నెల్లూరునుండి తూతుకుడివరకు మూడుబసుకంపెనీలే పని చేయుచు, పోటీలేనందున ప్రయాణీకుల సౌకర్యాలు చూడలేదనిరి.

బస్సులలో స్త్రీలకు ముందు స్థలం యిచ్చేయేర్పాటు చేయాలని లక్ష్మీఅమ్మాళుగారునూచించిరి.

కల్లూరు సుబ్బారావుగారు, 5 బస్సులున్నవారికి సర్వీసు నడిపించు లైసెన్సు యివ్వాలనియు, ట్రాన్సుపోర్టు బోర్డులు ప్రతిజిల్లాకు ఒకటి నియమించాలనియు, బసుచేటులు యెక్కువచేసి యెక్కువ సమర్థతతో నడిపించాలనియు సూచించిరి.

సభ శనివారం ఉదయానికి వాయిదా పడింది.

ఇండ్ల అద్దెలు కంట్రోలు

మదరాసు, ఆగస్టు 15: ఏ యిల్లుగాని భవనంగాని 1941 సం॥ లో నుండిన అద్దెల కంటె 15% మించి ఎక్కువ అద్దెలు పొందటానికి వీలులేకుండాచేసి యిండ్ల యజమానులు అద్దెలపల్ల అక్రమలాభాలుబడయకుండునట్లు చేసేందుకు మదరాసు ప్రభుత్వంవారు త్వరలోనె ఒకబిల్లును ప్రవేశపెట్ట నుద్దేశించి ఉన్నారని తెలుస్తున్నది. ప్రతిజిల్లాకు 'యిండ్ల కంట్రోలు' ఆఫీసర్లు నియమింపబడుదురనియు, యిండ్లుగాని ఇండ్లలో భాగాలుగాని ఖాళీఅయిన 24 గంటలలోగా ఆ సంగతిని యిండ్ల యజమానులు పై ఆఫీసర్లకు తెలుపవలసి యుండుననే నియమముకూడా బిల్లులో నుండునని తెలుస్తున్నది.

రిక్షాపనివారి తగవు

మదరాసు రిక్షాపనివారికి రిక్షాస్వంతదారులకు గల తగవు విచారించి నివేదించుటకు రావు బహదూర్ ఎం. వెంకట్రామయ్యగారిని, కంసీలియేషను బోర్డుగ మదరాసు ప్రభుత్వంవారు నియమించిరి.

ఆంధ్ర మహిళా సభ బృందం
"సుభద్రార్జునీయం"
నృత్యనాటకము
రికార్డులు
N.18802, N.18803 & N.18804
6 భాగములు
"హిస్ మాస్టర్స్ వాయ్స్"
HIS MASTER'S VOICE

జీవిత మాధుర్యాన్ని అనుభవించండి!

యువకుడా! ఉత్సాహివి కమ్ము. విచారించెదవేల? జీవిత మాధుర్యాన్ని అనుభవించుటకు సుప్రసిద్ధ సెక్సాలజిస్టు డా॥ నారును సంప్రదించుము. రహస్యవ్యాధులు మూలవ్యాధి, వీటితో యిక బాధపడవద్దు. డాక్టరు నారు, సెక్సాలజిస్టు, నారూ హాస్పిటలు, 24, బ్రాడ్వే, మదరాసు. జవాబుకొరకు తపాలబిళ్ళలు పంపవలయును. సంప్రదించు కాలము. 8 మొదలు 12 వరకు, సాయంత్రము 4 మొదలు 8 వరకు. ఆదివారము 8 మొదలు 12 వరకు. సాయంత్రము మూసివేయబడును.

ఉత్తరప్రత్యుత్తరాలు రహస్యముగా నుంచబడును.

కుమారన్
శ్రేష్ఠమైన కాఫీ
త్రాగి ఆనందించుడు
తయారు చేసినది.
కుమారన్ కాఫీ వర్క్సు,
శేలం.

ఒక్కొకటి
ఒక
కాని
Bears'
ELEPHANT
CIGARETTES
బేర్సు ఎలిఫెంట్ సిగరెట్లు హిందూదేశములో ప్రజాదరణ పొందినవి.
THOMAS BEAR & SONS. LONDON
E/28

7 o'clock BLADES

7 o'clock బ్లేడులు

7 o'clock బ్లేడు తప్పక ఖరీదుగలదే సూపు నుంచి అసాధారణమైన క్షౌరము చేయును. ప్రతి బ్లేడు జాగ్రత్తగా మార్చిరీగా సుందరము. నిర్దుష్టముగాను, త్వరగాను, సుఖముగాను క్షౌరము చేయును.



10 బ్లేడుల ప్యాకెటు ఖరీదు అ. 11

వార్ధక్యమునగూడ యువకుడవుకమ్ము

చర్మాన్నంటుకొనియున్న నీ రోగిష్టి యాకారమును చూచి ప్రజలను అపహాసింపనీయకు

యౌవనమునకు ఖరీదు

ఖరీదుకు యౌవనము

నీకు-తీపిక్షీణ అల్పప్రమాణములో ఉన్నా, నీవు-బలహీనుడవైనా, కృశించినా, అలసట వదలకా, ఒకవేళమము గోనలసాలు 'రెజువిడిన్' వాడియాడుము శీఘ్రమైన మీ శరీరానికి అవసరమైన ద్రవ్యముల నన్నిటిని 'రెజువిడిన్' మము కూర్చగలదు. నరాలకూ రక్తానికీ, మెదడుకూ, కాలేయమూ అయిన విలువైన ఆహారాన్ని అందించగలదు.

'రెజువిడిన్' ప్రతి అవయవానికీ ప్రసరించి నిత్య నవ చైతన్యమును ఆయా గ్రంథులకు వలపడుచు, ఆకలిని వృద్ధి పరచుచున్నదేగా నిస్సారతను నిరోధించి, ప్రతి రక్త కణాన్నీ పునర్నిర్మించి క్షీణతను నివారించు.

'రెజువిడిన్' అత్యుత్తమ పదార్థములు. గోనాడి, ఉదజని, పాలవిలువ, దీనితో పట్టి రసాయన ద్రవ్యములు లేవు. ఇవి రక్తంలో మాత్రికలలో కలుగుచున్నవి.

'రెజువిడిన్' వైద్యులందరూ శిఫారసుగల ఔషధంగా యుపయోగించుచున్నారు. ఏమంటే పనిచేయకపోయినా, 'రెజువిడిన్' మాత్రము అద్భుతముగా పనిచేయును. పక్షమన్నా ఒక యింజక్షనూ నీవిని వాడితే చాలు, ఆపూరు పూరంతా దీనిని వాడుదురు.

ఇల పూ కు/- పాకెట్లు, పొట్టిగా ప్రత్యేకము.

AKSIRI DAWAKHANA, KLAN MAHAL,
(A. P.) POST BOX No. 41, DELHI.

5



Tenor

టినార్ సిగరెట్లు ప్రతిచోటను కుతూహలముతో ఆహ్వానింపబడుచున్నవి

T.129.tel.

JAMES CARLTON LIMITED, LONDON

అం॥రా॥కాం॥ సంఘపు బెజవాడ సమావేశము

కార్యదర్శి శ్రీ పులిలెడ్డిగారి ప్రకటన

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి కందుల పుల్లయ్యగారు 8-9 ప్రకటిస్తున్నారు:

శ్రీ కొండా వెంకట్రాప్పుగారు, మరియు పలువురు కాంగ్రెసీయులు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సమావేశము 31 తేదీనుండి బెజవాడ సభ్యులకు తీసుకొనుచున్నారు. మరి కొద్ది రోజులకు వారు యుపయోగపడుచుతుంటారు.

కాని దీని కోసమని వారు వాయిదా వేయరు. అట్లు వేయుటకు వీలు లేదని చెప్పుటకు నేనెవరు? వారు వాయిదా వేస్తే, యిప్పటికే సమావేశము జరుగుచు. అట్లయితే మామందరకు కష్టమే. అట్లయితే మామందరకు కష్టమే. ఇప్పుడు పరిస్థితులలో కాంగ్రెసువారందరు నిమగ్నులై వుంటారు. అన్ని జిల్లాలలో.

కాబట్టి సభ్యులకు అసౌకర్యమగుట వలన 31 న జరుగవలసిన సమావేశము వేరొకటి అంటే అక్టోబరు 30 మధ్యనైన మాచిబిలిలో, గుంటూరు వారికి వెంటనే పనికొందు జిల్లాలోనైనా కాంగ్రెసు అభ్యర్థులు నిర్ణయ పత్రాలలో మునిగి వుంటారు. కాబట్టి సమావేశము వారు కోరినట్లు వాయిదా వేయుటకు వీలుపడదు. కాబట్టి మేము కాంగ్రెసు కార్యకర్తలు అభ్యర్థులు ఓడిపోయినట్లు యుపయోగపడుచున్నారు.

మ్యునిసిపలు యెన్నికలు:

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయము

జిల్లాలోని మునిసిపల్ ఎన్నికల గురించి కార్యదర్శి శ్రీ పులిలెడ్డి (రాష్ట్ర) కాంగ్రెసు కార్యదర్శి ఇలా ప్రకటిస్తున్నారు:

పట్టణ కాంగ్రెసు అభ్యర్థులకుగాని, వారు పోటీచేయు కార్యదర్శికి గాని, యిచ్చిన ఫారం లేక ఫైనల్ ఆఫీసర్ నియమించబడిన పట్టణములలో వేరొకరి పట్టణ కాంగ్రెస్ సంఘమునకు నిర్ణయ పత్రములు పంపుకొనుటకు ఆఖరు తేది. 27-8-46.

పట్టణ కాంగ్రెసు సంఘములకు ఫారములు జిల్లా సంఘమునకు చేరవలసిన తేది. 29-8-46.

జిల్లా సంఘ నిర్ణయము 31-8-46.

జిల్లా సంఘములు నిర్ణయము రాష్ట్ర సంఘమునకు అప్పీలు (అప్పీలు రుసుము 10 రూపాయలు నిర్ణయ కాంగ్రెసు కార్యాలయములలో చెల్లించవలెను) చేయుటకు ఆఖరు తేది 1-9-46.

(అప్పీళ్ల విచారణ కార్యక్రమం దీనికి ప్రచురింపబడును.)

కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయపత్రాల ప్రకటన 8-9-46

మొదటి వర్గమునకు చెందిన జిల్లా బోర్డులు

జిల్లా కాంగ్రెసు సంఘములకు నిర్ణయపత్రాలు పంపుకొనుటకు ఆఖరు తేది 20-8-46

జిల్లా సంఘ నిర్ణయములు రాష్ట్ర సంఘమునకు చేరవలసిన ఆఖరు తేది. 8-9-46

జిల్లా నిర్ణయాలపై అప్పీళ్ళను ఆఖరు తేది (రుసుముతో సహా రాష్ట్ర) కార్యాలయమునకు పంపవలెను. (కాంగ్రెస్ కార్యాలయములో రాసి లు చేయబడును.) 11-9-46

అప్పీళ్ల విచారణ సెప్టెంబర్ 14, 15, 16, 17, 18 తేదీలు (కాంగ్రెసులు మధ్యలో ప్రకటింపబడును.)

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయపత్రాల ప్రకటన. 19-9-46

నిర్ణయపత్రాలు ఫారములు, ప్రమాణపత్రములు అయా జిల్లా కాంగ్రెసు సంఘముల నుండి పంపబడును.

నిర్ణయపత్రము గురుతు పత్రములో జిల్లాలో ప్రకటన చేస్తున్నారు. యిస్తే ఎన్నికలు మార్చబడుతాయి కనుక. నియమానుసారం ప్రకారం నిర్ణయపత్రములు పనిచేయు వారు మాత్రమే. వీరిలోపాటు ఎన్నికల ఖర్చుల క్రింద నిర్ణయపత్రానికి పది రూ. చొప్పున చేసి, పెట్టి కాంగ్రెసు కార్యాలయానికి మాత్రం యిచ్చి వాయిదా యివ్వవలెను. నిర్ణయపత్రాలు ఫారములు నిర్ణీత కాలానికి, ప్రమాణ పత్రము అ పై పంపక కాలు చేరాలి.

కడపజిల్లా బోర్డు ఎన్నికలు

కడపజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మా పార్థసారథిగారిచ్చిన ప్రకటన ఎన్నబడినది.

కాంగ్రెసు వాదులు కాంగ్రెసు తరపున అభ్యర్థులుగా నిలుచ తలపెట్టినవారు జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగారికి ఆగస్టు 20 వ తేదీ అరుదుగానుక తేదీ తమ నిర్ణయపత్రము నిర్ణయపత్రము తు మరుసటి 100-0-0 రూపాయల చొప్పున పంపవలసియుండు మాలుగా పొత్తు రించు చున్నాము.

చిత్తూరు మునిసిపాలిటీ ఎన్నికలు

చిత్తూరు పట్టణ కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు డి. శ్రీనివాస అయ్యంగారు ఇలా ప్రకటిస్తున్నారు:

కాంగ్రెస్ అభ్యర్థిగా మునిసిపల్ కార్యకర్తలకు నిలబడదలచినవారు తమ నిర్ణయపత్రములు పంపు 21 తేదీలోగా అం దు పట్టు పంపవలెను. నిర్ణయపత్రములు పంపారని నిరూపణకర్తలకు 25-0-0 ఇతర ప్రత్యేక నిరూపణకర్తలకు 10-0-0 ఇవ్వ వలసుంటారు.

చిత్తూరు జిల్లాలో తా॥ కాం॥ కమిటీ ఎన్నికలు

తిరుత్తని, ఆగస్టు 16: 15-8-46 తేదీ జరిగిన తిరుత్తని, పుత్తూరు, పల్లిపట్టు తాలూకాల కాంగ్రెసు కమిటీల ఎన్నికలలో. ఈ క్రిందివారు మాతృ కాంగ్రెస్ వర్గముగా ఎన్నికయినారు.

తిరుత్తని తాలూకా కాంగ్రెసు సంఘమునకు శ్రీ వి. సుబ్బారాయుడుగారు అధ్యక్షులుగను, శ్రీ ఇ. నారాయణాచారిగారు కార్యదర్శిగను, పుత్తూరు తాలూకా సంఘమునకు శ్రీ కె. మునివ్యాపారియారుగారు అధ్యక్షులుగను, శ్రీ ఎ. కృష్ణయ్యగారుగారు కార్యదర్శిగను, పల్లిపట్టు తాలూకా సంఘమునకు శ్రీ పి. సంజీవి రావుగారు అధ్యక్షులుగను శ్రీ తాతా బంగారు పెట్టిగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. అయా సంఘములకు ప్రముఖ కార్యకర్త సభ్యులుగాను ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

చిత్తూరుపట్టణ కాంగ్రెస్ సంఘ కార్యవర్గ ఎన్నికలు

చిత్తూరు, ఆగస్టు 16:—

చిత్తూరుపట్టణ కాంగ్రెస్ సంఘ మాతృ కార్యకర్తలు సమావేశమై నిన్న జరిగిన కాలము పాత అధ్యక్షులు శ్రీ డి. సి. వెంకటరాజుగారి యొక్క రాజీనామా ప్రకారం నిన్న కొనబడిన బహుజన కమిటీ సభ్యులు కాంగ్రెస్ భవనమందు సమావేశమై యీ క్రిందివారిని కార్యనిర్వాహక వర్గమున ఎన్నుకొనిరి.

శ్రీయుతులు, డి. శ్రీనివాస అయ్యంగారు అధ్యక్షులు, ఎస్. బిల్వనాథయ్యగారు కార్యదర్శి, కమిటీసభ్యులు: కె. ఇ. వరదరాజులుగారు, పాట్టి అప్పావుపట్టిగారు, ఎస్. బాలసుబ్రహ్మణ్యంగారు, ఇ. అరుణాచలంపిల్లగారు, పి. గణపతిగారు.

చిత్తూరు తాలూకా కాంగ్రెస్ నిర్మాణకార్యక్రమ సంఘము

చిత్తూరు తాలూకాలో గ్రామాభివృద్ధికర కార్యములు జరుపుటకు, కృషి చేయుచున్న కార్యకర్తలకు తమ విశ్రాంతిని చేయుటకు నిన్న జరిగిన చిత్తూరు తాలూకాలో సమావేశమై నిన్నటి తాలూకా కాంగ్రెస్ సంఘసభ్యులు శ్రీ ఎ. రామయ్యగారిని, (అధ్యక్షులు), పి. రాజగోపాలనాయుడు, దాసరపల్లి (కార్యదర్శులు), వి. వెంకట్రప్పనాయుడు (కోశాధ్యక్షులు) గారితో కమిటీని ఏర్పాటుచేసిరి.

చిత్తూరు మోటారు పనివారల సంఘం

ఈ 16 వ తేదీ మద్రాసు మోటారు వర్కర్స్ సంఘం కార్యదర్శి యు. పి. రాంగారు అధ్యక్షతన చిత్తూరు మోటారు వర్కర్సు, ఆటోరిక్షాల వర్కర్సు జరిగినది. సుందరరాజ అయ్యంగార్, కాళాకృష్ణన్, ఎస్. రామచంద్రన్ గారు ఉపన్యసించినారు.

చిత్తూరు పట్టణసంఘం ఏర్పాటుచేయవలెను.

ఆఫీసు పనివాళ్లు అలసట పోగొట్టుకొనవలెను

పర్తకం కోసము పరుగులెత్తడ మంటే, కష్టతరమైన పని అన్నమాట. అందువల్ల అది శ్రమైన మానసిక శారీరకశక్తి వ్యయపడును ఈ అధికబలము చేయుచు కొనటానికి, జవ సత్వములు నివ్వగలిగిన ఔషధం వారికి కావాలి. ఆ ఔషధము ప్రతి వైద్యుడూ 'విగోరా' అనే అవాలిస్తారు. S. T. V.

సహదేవ పశువైద్య ఫార్మసీవారి

జంతురక్షణ

(రిజిస్టర్డు)

రీసర్చి అఫీసర్:

గౌరవనీయులు శ్రీ రామలింగారావు పశువులవారు, గేదెలవారు, కోళ్లవారు, పందులవారు గానీయండి కాపాడుటకు సరియగు గ్రంథము. ఈ పుస్తకమందు చాలామంది పశువైద్యులు యిచ్చిన వ్యాధిని పోగొట్టుట, రోగనిరోధకము కొరకలిగిన అనుభవ పద్ధతులు వివరించారని చూడుడు. ప్రతియందు ఇంగ్లీషు పదజాలము చేయబడుచున్నది. రెండు భాషలకు తప్పక ఉపయోగపడును.

వెల ఖరీదు రు 3-0-0.

సహదేవ పశువైద్య ఫార్మసీ,
మార్కెటు సెంటరు — తెనాలి.

PHYNAZOL

The Ideal SOLID DISINFECTANT

మెడికల్ కంపెనీవద్దనే కొనుడు.

½ పౌండు డబ్బీ	రు 1/12/-	ఒక్కొక్కటి
1 పౌండు ..	.. 3/4/-	..
5 పౌండు ..	.. 15/8/-	..
10 పౌండు ..	.. 30/8/-	..
50 పౌండు ..	.. 3/- పౌండు ఒకటి	

8 పౌండుల టిన్నులలో డి. డి. టి. గూడ లభించును.
టిన్ను 1 కి వెల రూ. 2-8-0.

జవరమునకు:

INDIA WATERPROOFING & DYEING WORKS

రిజిస్ట్రేషన్:—(1) సైనోర్ అండ్ కార్బన్ మెడిసిన్ రిమూలర్ అండ్ కో. ప్రయోగ. (2) మంగళ, కాళ్ళ, కడుపాన్యాను. కోయంబత్తూరు, సైనోర్ విలగిలం కర్మాగారు. మెడిసిన్ వి. శ్రీనివాసకో. విమిటెడ్, కోయంబాటూరు.

పెరిగ్రాం: బెగనిలిపెక్సు.

అన్నిరకాల ఖద్దరునిల్కులు

అద్దం చీరలు, జాకెట్ గుడ్డలు, వర్టింగులు సూటింగులు, వస్త్రాలు అన్ని రకాలకు,

బెంగాల్ నిల్కు టెక్స్‌టైల్సు

నెం. 228, నాయింపేట్ నాయకోట్, మద్రాసు.

వి. యస్. ఏ. & పార్కు ఫ్లయిట్ యస్టు విమన్‌లోని మా స్టాల్సుకు చెన్నలో ఆహ్వానింపబడుచున్నారు.

ఆరోగ్యమందిరము

గవర్నరుపేట - బెజవాడ.

ఇక్కడ రోగులు నివసించుటకు చక్కని వసతిగలదు. శ్రీ ఛిత్రగ్రామ్ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారు ఈనెల 25 తేదీ ఆదివారము మొదలు 31 శనివారమువరకు బెజవాడలో వుండి రోగులకు సలహా నిచ్చెదరు.

బెజవాడ, 11-8-46. } సర్వాధికారి, సర్కారువైద్యాలయం గవర్నరుపేట.

అంధ్ర రహట్ 60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



బలిష్టమైన పని ముట్లు! హామ్ము న్నక!

చక్కనివనితనము! అత్యధిక పడక!! పరవమైన ధర!!!

అరేబియ వ్యవసాయదారులకు పారిశ్రామికులకు, పెద్దతోటలకు, పొలాలకు, బావులలోనుంచి ఇనుము మలినమూ నీరు తోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే అలా అనుకూలమైన మిషిన్ అదియస్మది. అలాగునను, కిరాయిమీదగాను తెలియజేయగాను, దస్తావేజులుగాను వసూలు చేయుటకు మూడు రోజుల నీవు మిగిలినవి ప్రతిరోజు నీరక నాయిలు ఆటోమేటింగు అయిలర్ పెట్టాను ఇంగ్రిడ్ విడుస్తుకాదు. పొలాలకు మూడు రోజుల నీవు